


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 307 | కర్నూలు | ఆదివారం డిసెంబర్ 07 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# ముగిసిన పుతిన్ భారత పర్యటన


## కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక

న్యూఢిల్లీ,డిసెంబర్6:(శ్రీచక్ర) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ – రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షీదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్–రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ




వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్–రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్–రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది.

## ప్రపంచ దేశాలతో భారత్ బంధాలను ఎవరూ వీటో చేయలేరు: జైశంకర్



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ప్రపంచంలోని ఏ దేశంతోనైనా సంబంధాలను ఏర్పరచుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ప్రపంచం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నా న్యూఢిల్లీ–మాస్కో సంబంధాలు చిరకాలంగా స్థిరంగా ఉన్నాయని చెప్పారు. వేరే దేశంలో ఇండియా సంబంధాలను వీటో చేసే హక్కు ఏ దేశానికీ లేదని స్పష్టం చేశారు. శనివారంనాడిక్కడ జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో రెండ్రోజుల పర్యటన జరిపిన నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. పుతిన్ ఉన్నత స్థాయి పర్యటన అమెరికాతో భారత్ సంబంధాలను చిక్కుల్లో నెట్టే అవకాశాలపై అడిగినప్పుడు, వీలైనన్ని ఎక్కువ దేశాలతో సంబంధాలు కొనసాగించడం ఇండియాకు చాలా కీలకమని, ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని మంత్రి సమాధానమిచ్చారు.'గత 70–80 ఏళ్లుగా ప్రపంచం ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. కానీ భారత్, రష్యా మధ్య సంబంధాలు స్థిరంగా ఉన్నాయి. చైనా లేదా యూరప్‌తో రష్యా సంబంధాల్లో ఆటుపోట్లు తలెత్తాయి. దౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు' అని వివరించారు. వాషింగ్టన్‌తో వాణిజ్య ఒప్పందం త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని జైశంకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. యూఎస్‌తో వాణిజ్యం అనేది చాలా ముఖ్యమైన అంశమని, సహేతుకమైన నిబంధనలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు.

# శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు



అమరావతి,డిసెంబరు6 శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు.సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ

**పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది**
**దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు**
**జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది**
**జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు**
**శాంతిభద్రతలపై రాజీపడేది లేదు**
**మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు**

వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్



అమరావతి,డిసెంబరు6(శ్రీచక్ర) విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

### ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు
### పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,డిసెంబరు6 (శ్రీచక్ర) ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలోమీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.




## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

### జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
### రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

అమరావతి,డిసెంబం6 (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్–మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్–టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి.

శ్రీచక్ర



# సంపాదకీయం

## రష్యాతో భారత్ స్ట్రాంగ్ బంధం

ఎట్టకేలకు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ కు వచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలం విమానాశ్రయంలో ఆయనకు ఎదురేగి స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో రష్యా .. భరాత్ పర్యటన వెనక అసలు ఉద్దేశ్యం అదేనా..భారత్ లో రష్యా అధ్యక్షుడి పర్యటన అజెండా ఏంటి? ఎలాంటి ఒప్పందాలు చేసుకోబోతున్నారు? ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండబోతున్నాయి? ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ ముఖచిత్రంలో విప్లవాత్మక మార్పు? భారత్ శక్తి సామర్థ్యాలు నానాటికీ బలోపేతమవుతున్నాయి. పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలు అద్భుతాన్ని ఆవిష్కరిస్తున్నాయి. తాజాగా రష్యాతో భారత్ సంబంధాలు మరింతగా బలోపేతం కాబోతున్నాయి. భారతదేశానికి అన్నిరకాలుగా సంపూర్ణ సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భరోసా ఇచ్చారు. ఆయనే స్వయంగా భారత్ లో పర్యటిస్తున్నారు. పుతిన్ రెండు రోజుల పర్యటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సవాళ్లను ఎదుర్కొని సమర్థవంతంగా రాణిస్తున్న భారత్ శత్రు దేశాలపట్ల సింహస్వప్నం కాబోతోంది. శత్రు మూకలను తుద ముట్టించేందుకు.. ఉగ్రవాదాన్ని కనుమరుగు చేసేందుకు?సుదర్శన చక్రం భారత్ కు దివ్యాస్త్రం కాబోతోంది. భారత్ వినాశనానికి ప్రయత్నించేవాళ్లను భూస్థాపితం చేయాలి. పగతో పొరుగు దేశస్తులు కుట్రచేస్తే అదే వాళ్లకు ఆఖరి రోజుకావాలి. శత్రువుల కళ్లకు వాళ్ల చావు వాళ్లకే కనబడాలి ఉగ్రవాదంతో ఊగిపోయే దుర్మార్గులను కనుమరుగు చేయాలి.. ఇదీ భారత్ లక్ష్యం. దీనికి ప్రపంచంలోనే అంత్యంత శక్తివంతమైన రక్షణ క్షిపణులు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది.ప్రపంచంలో వివిధ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ.. భారత్ – రష్యా బంధాలు ప్రత్యేకం అని చెప్పాలి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని అమెరికా ఆంక్షలు విధించి ఆర్థికంగా ఇబ్బందిపెట్టినా.. రష్యాతో అనుబంధాన్ని విడదీయరానిది. భారత్ పట్ల రష్యాకున్న సన్నిహిత సంబంధంతో కీలక భాగస్వామ్యాలతో ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల భారత పర్యటనకు విచ్చేసారు. డిసెంబరు 4, 5 తేదీల్లో పుతిన్ పర్యటన ప్రత్యేకతను సంతరించుకుంది. రష్యన్ సైన్యం ఉక్రెయిన్‌ను ఆక్రమించడానికి కొన్ని నెలల ముందు, డిసెంబర్ 2021లో రష్యా అధ్యక్షుడు పుతిన్ భారతదేశాన్ని సందర్శించారు. ఎన్నో సవాళ్లు.. అగ్రరాజ్యం అమెరికా హెచ్చరికల నేపథ్యంలో తాజాగా పుతిన్ భారత్ ను సందర్శించారు. తాజా పర్యటనలో 23వ వార్షిక భారత్–రష్యా శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా సౌత్ బ్లాక్‌లో రష్యా అధ్యక్షుడికి రెడ్ కార్పెట్ స్వాగతం పలికేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ.. రష్యాపర్యటనకు వెళ్లిన సమయంలో పుతిన్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతంతో రష్యా సైనిక బలగాలు గౌరవించాయి. ఇపుడు భారత్ కు వచ్చిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సంప్రదాయ నృత్యరీతులతో స్వాగతం పలికారు మోడీ. స్వయంగా పాలెం విమానాశ్రయంలో పుతిన్ ను స్వాగతం పలకడమే కాకుండా.. ఆత్మీయ ఆలిగంగనం చేశారు. అంతేకాదు పుతిన్ తన వెంట తెచ్చుకున్న కారులో కాకుండా మోడీ కారులో ఎక్కడం విశేషం. అపుడు పుతిన్ ఆతిథ్యానికి ఫిదా అయిన ప్రధాని నరేంద్రమోడీ.. తన అధికారిక నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ లో ఇపుడు ప్రత్యేకంగా ఆతిథ్య మిచ్చారు. భారత్, రష్యాల మధ్య స్నేహం నేటికీ బలంగా ఉంది. ప్రధాని మోదీ ప్రభుత్వం వచ్చాక ఇది మరిం బలపడిందనే చెప్పాలి. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచీ పుతిన్ తో మం? సంబంధాలను కలిగి ఉన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ మొదటిసారి రష్యా వెళ్ళారు ఆ సమయంలోనే పుతిన్ ఆయనకు అత్యంత గౌరవాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యేకంగా కూడా చూసుకున్నారు. ఇరు దేశాధినేతలూ ఇప్పటికీ తమ మధ్య ఉన్న అనుబంధాన్ని అదే విధంగా మెయింటెయిన్ చేయడం గమనార్హం. వారిద్దరి మధ్యా బలమైన స్నేహానికి నిదర్శనమేరెండో రోజు పర్యటనలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే ఆత్మీయ విందును స్వీకరించారు.ప్రపంచ దేశాల్లో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారతదేశం–రష్యా మధ్య కొనసాగుతున్న దౌత్య సంబంధాలకు పుతిన్ పర్యటన ప్రతీకగా నిలవబోతోంది. రక్షణ సహకారం, వాణిజ్య ఒప్పందాలు, పౌర అణు భాగస్వామ్య అంశాలు కీలక అజెండాలో ఉన్నాయి. ఇరుదేశాల అధినేతలు పరస్పరం కీలక అంశాలపై చర్చించుకుని సముచిత నిర్ణయాలు తీసుకున్నారు. దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఒప్పందాలు చేసుకోబోతున్నారు. ఇంధనం, పరిశ్రమ, అంతరిక్షం, వ్యవసాయం, ఇతర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా ఇరుదేశాలు చర్యలు తీసుకోబోతున్నాయి. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశం పైనా ప్రధాని నరేంద్ర మోడీతో పుతిన్ చర్చలు జరిపారు

## శ్రీ శైలంలోని వడ్డెర సత్రం లో అన్యమత ప్రక్షాళనే లక్ష్యం

**-ఏపి బిసి చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏపి వడ్డెరాజుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వేముల బేబిరాణి**



మంత్రాలయం ,డిసెంబర్ 6,(శ్రీచక్ర) :ప్రముఖ ఆధ్యాత్మిక శైవ క్షేత్రమైన శ్రీ శైలంలోని వడ్డెర సత్రం లో వున్న అన్యమతస్తుల ప్రక్షాళనే లక్ష్యంగా అందరూ కలిసి రావాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ వడ్డెరాజుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వేముల బేబిరాణి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నియోజకవర్గ వడ్డెర సంఘం గౌరవాధ్యక్షులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే తమ్మిశెట్టి నారాయణ ఆధ్వర్యంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వి. తమ్మిశెట్టి మాధవ్, స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వడ్డెర్లకు ప్రభుత్వం నుంచి ఇచ్చిన హామీల గురించి, ఎస్టీ సాధన కోసం కలిసి రావాలని కోరారు. శ్రీ శైలం క్షేత్రంలో జరిపిటి రాములు అనే వడ్డెర కులానికి చెందిన వ్యక్తి క్రిష్టియన్ మతం స్వీకరించిన ఆయన వడ్డెర భక్తుల విరాళాలతో నిర్మించిన వడ్డెర సత్రంలో వడ్డెర్లకు గదులు ఇవ్వకుండా ఇతర కులాల వారికి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అదీ గాకా అక్కడ పని చేస్తున్న వ్యక్తులను కూడా క్రిస్టియన్ మతస్తులే ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. హిందూ మత వ్యతిరేకిగా ఉంటున్న ఆయన చేతిలో వడ్డెర సత్రం ఉందని, తెలిపారు. సత్రం కూడా చాలా అపరిశుభ్రంగా ఉంటుందని, నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఇది జరిపిటి రాములు వైఫల్యం అన్నారు. హిందూ మత వ్యతిరేకి అయిన జరిపిటి రాములు పై శ్రీ శైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కూడా నిఘా ఉంచి అన్యమతస్తులను అక్కడ నుంచి తరిమి వేయాలని కోరారు. వయసు పైబడినా సిగ్గు లేకుండా వడ్డెర వస్త్రాన్ని శృంగార లీలలకు నిలయంగా మార్చుకున్న జరిపిటి రాములు పై సరైన ఆధారాలతో కోర్టుకు కూడా వెళ్ళామని త్వరలో తీర్పు వస్తుందని, రాగానే అందరూ కలిసి కట్టుగా వచ్చి సత్రం నుంచి వెళ్లగొడదామని తెలిపారు. రాష్ట్రంలోని వడ్డెరలకు బిసి లకు న్యాయ పరమైన సమస్యల పై అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వడ్డెర్లు బిసి లు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవుళ్ళ వేలాద్రి, రాష్ట్ర యువజన సంఘం సెక్రటరీ ఉప్పుతోళ్ళ దేవరాజు, సురేంద్ర బాబు, జిల్లా నాయకులు పట్ల రాము, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వి. రవి కుమార్, పెద్దకడుబూరు మండల నాయకులు వీరేష్ పురుషోత్తం, మండల నాయకులు వీరేష్, కృష్ణ మూర్తి, చిన్న ఈరన్న, భాస్కర్, గోపాల్, నరసింహ, గురుస్వామి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ఆత్మకూరు డిసెంబర్ 6. శ్రీ చక్ర. ఆత్మకూరు నియోజకవర్గం లోని ఆత్మకూరు నియోజకవర్గం లోనిచేజర్ల మండలం మామూడురు గిరిజన కాలనీ లో నెల్లూరు జిల్లా బహుజన సమాజ్ పార్టీ అడ్వైజర్ ం. కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ త్యాగాలు జ్ఞాపకం చేసుకుంటూ ఓటు గురించి చదువు గురించి అవగాహనా కల్పిసస్తూ చైతన్యం పరిచనారు. భారతదేశానికి ఆత్మగా నిలిచిన రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న బిఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పించిన నారు. నేడు సమాజంలో పేదలకు పొడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే వారి సర్వం బలంగా వినిపిస్తుందంటే వారికి తగిన రక్షణ గౌరవం పొందుతున్నారంటే దీనికి కారణం డాక్టర్ వి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు రక్షణ గౌరవం పొందుతున్నారంటే దాని కారణం అంబేద్కర్ రాజ్యాంగం అనుసరించారని విద్య చైతన్యాలను గురించి స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సేవలు వర్ణించారు.ఈ కార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ నాయకులు జ్యోతి మాల్యాద్రి, కూని పెంచలయ్య, కూని వెంకటేశ్వర్లు, కూని తిరుపతి,డాక్క అరవింద్ స్థానిక గిరిజనులు శైలమ్మ వెంకటేశ్వర్లు, కూని. కొండయ్య, సినయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా

**కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేదు : దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు. డిసెంబర్ 6. శ్రీ చక్ర.నేడు ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి సొమ్ము దోపిడీ చిన్న విషయమా? కేవలం 9 నోట్లు దొంగతనం చేస్తేనే 14 కోట్లు రాజీ చేశారా? అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతివక్ష హోదా కూడా కోల్పోయిన నాయకుడి గురించి మాట్లాడాల్సి రావడం బాధాకరం అయినా ప్రజల కోసం నిజాలు చెప్పే బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐదేళ్లు అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని మాఫియాలను పోషించి, దొంగల ముఠాతో రాష్ట్ర పరిపాలనను చేసిన వ్యక్తి కూటమి ప్రభుత్వ పనితీరుపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో నైతిక వ్యవస్థ పూర్తిగా పతనమై ప్రజలు బతుకుజీవుడా అన్న స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మాఫియాలను పోషించారని, రాష్ట్ర వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టించారని మంత్రి ఆరోపించారు. “దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనం” అని తీవ్రంగా దుయ్యభట్టారు. వెంకటేశ్వరస్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్ ని తెచ్చి అందలం ఎక్కించి తిరుమల పవిత్రత దిగజార్చారని, పరకామణి హుండీల్లో దోపిడీకి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క చుక్క పాలు లేకుండా నెయ్యి తయారుచేశారని, ఇది ప్రపంచంలోనే తొమ్మిదవ వింత అని ఎద్దేవా చేశారు. రవికుమార్ కేసులో కేవలం 72 వేల రూపాయల చోరీ చేస్తే 14 కోట్లు ఎలా రాసిచ్చాడని ప్రశ్నించారు. వందల కోట్ల ఆస్తులను వైసీపీ నేతల పేరిట రాయించుకుని, లోక్ అదాలత్‌లో రాజీ చేయించారని మంత్రి ఆరోపించారు. “దేవుడి సొమ్ము దోచిన దొంగను దోచుకుని ఆ దొంగలకే పెద్దన్నలా నిలిచిన వ్యక్తి జగన్” అని తీవ్రంగా దుయ్యబట్టారు. తిరుమలను అక్రమార్జనకు ఆదాయ వనరుగా మార్చుకున్న జగన్మోహన్ రెడ్డి పేరు పలికిన పాపం చుట్టుకుంటుందేమో అని అన్నారు. రవికుమార్ ఆస్తులు వైసీపీ పెద్దల పేర్లకు ఎలా మారాయి? ఎవరి ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ జరిగింది? విదేశీ కరెన్సీ దోపిడీ సాక్ష్యాలున్న కేసులో నిందితుడితో ఎలా ఒప్పందం చేసుకున్నారు? అన్న అంశాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. వీడియో సాక్ష్యాలతో వందల కోట్ల స్వామివారి సొమ్ము దొంగతనం బయటపడితే చిన్న దొంగతనమని కొట్టిపారేసిన జగన్ దృష్టిలో పెద్ద దొంగతనం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలను దోచుకున్న వైసీపీ చివరికి దేవుడి హుండీని కూడా వదలలేదని పేర్కొన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసి, స్వామివారి ప్రతిష్టను దిగజార్చి, కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం తయారు చేశారని ఆగ్రహం వ్యక్తపరిచారు. మార్చి 12, 2024న టెండర్లు పిలిచినది, మే 8న ఫైనల్ చేసినది, మే 15న కొనుగోలు ఆర్డర్ ఇచ్చింది కూడా వైసీపేనని వివరించారు. జూన్ 12 నుండి సరఫరా మొదలై జూలై 16, 17న పంపించిన నెయ్యిలో నాణ్యత లోపాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పసిగట్టి చర్యలు ప్రారంభించిందని తెలిపారు. ఇంత పెద్ద కల్తీ జరిగాక కూడా జగన్ రెడ్డి దానిని చిన్న తప్పు అని చెప్పడం ఆశ్చర్యకరం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా చుక్క పాలు కూడా లేకుండా నెయ్యి తయారు చేసిన ఉదంతం జరగలేదని, ప్రపంచం మొత్తం నివ్వెరపోయిందని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజునుంచే డ్రగ్స్, లిక్కర్, ఎర్రచందనం, భూకబ్జా మాఫియాలు రాష్ట్రంలో పెట్రేగిపోతున్నాయని చెప్పినా ఎన్నడూ పట్టించుకోలేదని గుర్తు చేశారు. “జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ మాఫియా నాయకుడిగానే ఉంటాడు, రాజకీయ నాయకుడు కాలేడు” అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా దుయ్యభట్టారు. “ప్రజలను దోచారు, రాష్ట్రాన్ని దోచారు, చివరకు దేవుడ్ని కూడా వదలలేదు. ఇప్పటికైనా స్వామివారి ముందు క్షమాపణ చెప్పి పాపాలు తగ్గించుకోండి” అని మంత్రి సూచించారు. జగన్మోహన్ రెడ్డి మూడు రోజులకొకసారి మీడియా ముందుకు వచ్చి పార్టీ బతికే ఉందని చెప్పుకోవడం ప్రజలకు నవ్వు తెప్పిస్తోందని విమర్శించారు. తిరుమలలో జరిగిన అపచారాలు బయటపడిన రోజే చంద్రబాబు గారు దేవాలయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టారని, దేవాలయాల ఆస్తుల రక్షణ, భక్తుల సౌకర్యం, ప్రసాదాల నాణ్యత, ఇవన్నీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా కొత్త విధానాలు రూపొందించామని, తిరుమలలో మాఫియా ప్రమేయాన్ని పూర్తిగా తొలగించమని, ఇప్పుడు తిరుమలలో భక్తులు ప్రశాంతంగా, నమ్మకంతో దర్శనం చేసుకుంటున్నారని, ఇదే చంద్రబాబు గారి దార్శనికత, ఇదే హిందూ దేవాలయాల పట్ల ఆయనకున్న గౌరవం అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



మంత్రాలయం , డిసెంబర్ 6,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య , వివిధ ప్రజాసంఘాలు అధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వేరువేరు సమయాల్లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులను కాపాడి ముందుకు తీసుకోపోవడమే ఘనమైన నివాళ్ళి అన్నారు. రాజ్యాంగంలో ప్రతి కులానికి హక్కులు, రిజర్వేషన్లు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.అలాగే మండలంలోని వగరూర్ , వి తిమ్మాపురం గ్రామాల్లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి రత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఉపాధ్యక్షుడు సంఘటీ యోహాను, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాటి అనిల్ కుమార్, మారెన్న, నాగేంద్ర, జై భీమ్ ఎమ్మార్పీ ఎస్ మంత్రాలయం మండల అధ్యక్షులు గాడిమోడీ నరసింహులు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల కార్యదర్శి గర్జి ప్రకాష్, స్టూడెంట్ ఆర్గనైజర్ మద్రి రాజు, అడివి రాజు, ఎరుకుల సంఘ నాయకుడు వీరేష్,జై భీమ్ ఎమ్మార్పీఎస్ వగరూరు గ్రామ నాయకులు చిక్కం లాజరు,చిక్కం భూపతి,రామచిలకల జయరాజ్, ఎంపీటీసీ చిక్కం చిన్న, వి. తిమ్మాపురం జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు మామిడి నాగేష్, రామచిలకల విజయ్ కుమార్, మామిడి పెద్ద ముక్కరన్న,చిక్కం జోసెఫ్, చిక్కం మూర్తి, రామచిలకల జగన్,రామచిలకల దుబ్బన్న, డప్పు కళాకారుడు చిక్కం ఏసేపు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ చెట్నపల్లి గ్రామ నాయకులు నరసింహులన్న, ఏసు, ప్రసాదు,తిక్కయ్య, చంద్రయ్య జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల వివిధ గ్రామ నాయకులు మరియు బండారి మనోహర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదు

**ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, డిసెంబర్ 06 (శ్రీచక్ర): స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి వైద్య బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి వ్యాప్తి గురించి కలెక్టర్ ఆరా తీశారు.నవంబర్ నెల, ఈ రోజు వరకు 44 పాజిటివ్ కేసులు వచ్చాయని, అందరికీ చికిత్స అందించామని 39 మంది రోగులు డిశ్చార్జ్ అయ్యారని, ప్రస్తుతం 5 మంది ఆసుపత్రిలో ఉన్నారని జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదని,అప్రమత్తంగా ఉంటే సరిపోతుందన్నారు. ఈ వ్యాధి తీవ్రమైనది కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఒరియెంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. మైట్ అనే కీటకం కాటు వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఏదైనా కాటు కనిపించిన వెంటనే సమీపంలోని ఖఊఅకి వెళ్లి చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, శరీరనొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగు పట్టు (ఎస్కార్) లక్షణాలు ఉంటాయని, వెంటనే సమీప పీఎచ్సీ/ యుఎఫ్సీ ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఉఉఊ కర్నూలు లో పరీక్ష చేసి కన్ఫర్మేషన్ చేసి, చికిత్స చేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు పొలాల్లో,పొదల్లో ఉన్నపుడు జాగ్రత్తగా ఉండాలని,పూర్తిగా వొంటిని కప్పే ఫుల్ షర్టులు, వ్యవసాయంలో ఫుల్ రబ్బరు బూట్లు, ప్యాంట్ లు ధరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జీజీఎచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యూని జేషన్ అధికారి డా.ఉమాదేవి, ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

# అహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

**అన్న క్యాంటీన్లను కమిషనర్ పి.విశ్వనాథ్ అకస్మిక తనిఖీ**


**మరింత స్వచ్ఛత, సౌకర్యాలు మెరుగుపరచాలి**



కర్నూలు, డిసెంబర్ 6 (శ్రీచక్ర): నగరంలోని అన్న క్యాంటీన్లలో అహార నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ నిర్వాహకులకు ఆదేశించారు. శనివారం ఆయన కొండారెడ్డి బురుజు, కలెక్టరేట్ అన్న క్యాంటీన్లను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, నీటి వసతి, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, వినియోగించే పదార్థాల నిల్వ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రిజిస్టర్‌లో సంతకం చేసి రిమార్క్స్ నమోదు చేశారు. ఆహార నాణ్యతను ప్రతిరోజు పరిశీలించి తన దృష్టికి తీసుకోరావాలని నోడల్ అధికారులను ఆదేశించారు. సంబంధిత పారిశుధ్య తనిఖీదారుడు ప్రతి రోజూ విధిగా స్వచ్ఛత పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లలోఎఫ్‌యస్‌యస్ఏఐ నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలని కమిషనర్ సూచించారు. రోజువారీ వంట ప్రక్రియలో ఉపయోగించే ముడి పదార్థాలు తాజాగా ఉండాలని, పాతవి వెంటనే తొలగించాలని తెలిపారు. వంటశాలలో పాత్రలు, వంటసామగ్రి, ప్లేట్లు, గ్లాసులు ప్రతి వాడుకకు ముందు మరియు తరువాత సమగ్రంగా శుభ్రం చేయడం అనివార్యమని పేర్కొన్నారు. శుద్ధి చేసిన నీటినే వంటకు, తాగడానికి ఉపయోగించాలని, నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. సిబ్బంది చేతి పరిశుభ్రత, గ్లౌవ్స్, క్యాప్, హెయిర్‌నెట్ వంటి భద్రతా ప్రమాణాలను విధిగా పాటించాలన్నారు. వినియోగదారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కూర్చునే సౌకర్యాలు, నీటి సదుపాయాలు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మెనూలో పోషకాహార ప్రాధాన్యత ఉన్న పదార్థాలను మాత్రమే అందించడంపై క్యాంటీన్ నిర్వాహకులు దృష్టి పెట్టాలని కమిషనర్ సూచించారు

# తుంగభద్ర డ్యాంకు కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటు ప్రారంభం,


**ప్రత్యేక పూజలతో పనులు ప్రారంభించిన ఎస్పీ**





ఎమ్మిగనూరు,డిసెంబర్, 6 (శ్రీ చక్ర): కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న తుంగ భద్ర డ్యాం కు కొత్త గేట్ల ఏర్పాట్ల పనులు ఎట్టకేలకు శుక్రవారం ప్రారంభమయ్యాయి.తుంగభద్ర ప్రాజెక్టు ఎస్.ఈ.నారాయణ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాంట్రాక్టర్లు పనులను చేపట్టారు. నిపుణ కార్మికులు, పర్యవేక్షకుల సమక్షంలో, యంత్రాలను తెప్పించి పనులు ప్రారంభించారు. గత ఏడాది ఆగస్టులో డ్యాం 19వ గేటు కొట్టుకొని పోవడంతో డ్యామ్ గేట్లపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాయి. త్వరలోనే డ్యాముల ఇంజనీరింగ్ నిపుణులు కన్నయ్య నాయుడును డ్యామ్ కు పిలిపించి పనుల నిర్వహణపై ప్రత్యేక సలహాలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ఇప్పటికే 15 గేట్ల నిర్మాణం పూర్తయింది. వాటిని అమర్చేలోగా మిగిలిన గేట్లనూ సిద్ధం చేయనున్నారు. వచ్చే నీటిఏడాది మే చివరిలోగా గేట్లు అమర్చే ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యంతో పనులు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. మొత్తం 33 గేట్లకు గాను 19వ నంబరు గేటు స్థానంలో ఏర్పాటు చేసిన స్టాప్ గేటును చివరిలో ఏర్పాటు చేస్తారని సమాచారం.జలాశయంలో రెండో పంటకు కావాల్సినంత జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ, త్వరగా గేట్లను అమర్చాలన్న ఉద్దేశంతో రబీకి నీటిని విడుదల చేయలేరు.జలాశయం నీటినిల్వలు 43 టీఎంసీలకు చేరుకోగానే గేట్ల అమరిక పనులను త్వరితగతిన పనులు చేపడతారు. ప్రస్తుతం జలాశయంలో 67 టీఎంసీల నీటినిల్వలు ఉన్నాయి. డిసెంబరు చివ రికల్లా 43 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉంది. ఈలోపు గేట్ల అమరికకు అవసరమైన ఏర్పా ట్లను మండలి ఇంజినీర్లు చూసుకుంటున్నారని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు తగ్గకుండా ట్రేడర్లు కొనుగోలు చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి





కర్నూలు, డిసెంబర్ 06 ?శ్రీచక్ర): కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు ప్రకటించిన కనీస మద్దతు ధర కు (ఓూఖ) తగ్గకుండా, ట్రేడర్లు మొక్కజొన్నను కొనుగోలు చేసి, రైతులు నష్టపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ పంటలకు మార్కెటింగ్ చేసే అంశం పై జిల్లా కలెక్టర్ ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కజొన్నకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,400 కనీస మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. రైతులు పండించిన మొక్కజొన్నను ఈ ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని ట్రేడర్లను ఆదేశించారు.. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు ఈ అంశంలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు తూకాల్లో మోసాలు జరగకుండా యంత్రాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో తూకాల యంత్రాలలో లోపాలు గమనించి సంబంధిత వారికి జరిమానాలు విధించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం ట్రేడర్లు మాట్లాడుతూ రైతులకు నష్టం రాకుండా కనీస మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోలు చేస్తామని వెల్లడించారు.. అయితే, నగరంలోని లారీ అసోసియేషన్ రవాణా ధరలను అధికంగా నిర్ణయించడంతో తమకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ట్రేడర్లు కోరగా, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్‌డిఎం రామచంద్ర రావు, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయం

**సమాజసేవలో, శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డులు సేవలు పోలీసులతో సమానం**

**హోంగార్డు రైజింగ్ డే క్రీడల పోటీలలో గెలుపొందిన హోంగార్డు సిబ్బంది విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**









కర్నూలు, డిసెంబర్ 6 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా హోంగార్డులు సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు.1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. అన్ని విభాగాలు , బందోబస్తు విధులలో బాగా పని చేస్తున్నారన్నారు. సాధారణ డ్యూటీలు మొదలుకొని, క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాలన్నారు. క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాలన్నారు. పోలీసు సిబ్బందితో సమానంగానే హోంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం హోంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన హోంగార్డు సిబ్బంది విజేతలకు జిల్లా ఎస్పీ గారు బహుమతులు ప్రధానం చేశారు. పదవి విరమణ పొందిన ( శ్రీనివాస శెట్టి, శేషమ్మ, వీరమ్మ, హసినా బేగం) 4 గురు హోంగార్డులను జిల్లా ఎస్పీ గారు శాలువ, పూలమాలతో సన్మానించారు. ఒక్కొక్కరికి రూ. 2 లక్షల కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ మోహన్, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, హోమ్ గార్డ్ డిస్పీ ప్రసాద్ , పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి స్రవంతి గారు, సిఐలు మధుసుధన్ రావు, చంద్రబాబు నాయుడు, నాగరాజా రావు, మన్సురుద్దీన్ , ఆర్ ఐలు పోతల రాజు, జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు మహేశ్వరరెడ్డి, హుస్సేన్, ప్రదీప్, కల్పన, మహాలక్ష్మి పోలీసు, హోంగార్డు సిబ్బంది ఉన్నారు.

# కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి

**మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం**

**కేంద్ర, రాష్ట్ర పథకాల సమర్ధ వినియోగం**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరీ**






కర్నూలు, డిసెంబర్ 06 (శ్రీచక్ర): కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్,ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల సిబ్బందితో కర్నూలు స్మార్ట్ సిటీ అంశంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగర అభివృద్ధికి అవసరమైన దీర్ఘకాలిక ప్రణాళికలు, అమలు విధానాలు, మౌలిక వసతుల విస్తరణపై కలెక్టర్ దృష్టిసారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించి త్రాగునీటి నిరంతర సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, పచ్చదనం పెంపు, పార్కులు, రవాణా వ్యవస్థ,ఔటర్ రింగ్ రోడ్, ఫ్లై ఓవర్లు, కేసీ కెనాల్, తుంగభద్ర, హంద్రీ నదుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రణాళికల్లో చేర్చాలని సూచించారు. జలశక్తి, అమృత్, పీఎం గతి శక్తి, స్వచ్ఛ భారత్, స్వదేశ దర్శన్, నేషనల్ గ్రీన్ ఎయిర్ వంటి కేంద్ర పథకాల నుండి నిధులు పొందేలా శాఖల సమన్వయంతో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని సూచించారు.మార్చి నెలాఖరు లోపు అన్ని డీపీఆర్‌లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. ప్రణాళికల రూపకల్పనలో మంత్రి టీజీ భరత్, ఇన్‌చార్జి మంత్రి, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు సూచనలను కూడా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, టీపీఎస్ డీఈలు గిరిరాజ్, పవన్, కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో నీటిని బయటకు వెళ్లనీయకుండా రైతులను ఆదుకోవాలి

కోట డిసెంబర్ 6 (శ్రీ చక్ర): కోట మండలం ఉచ్చూరువారి పాలెం లో ఉన్న తిక్కచెరువు నీటిని బయటకు వెళ్ళనీకుండా ఆయకట్టు రైతులను ఆదుకోవాలని స్థానిక అధికారులు తాహసిల్దార్ కటారి.జయ జయ రావు,ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్,ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని ఉచ్చూరు వారి పాలెం గ్రామ రైతులు తిక్క చెరువు గుండా సాగునీరు 750 ఎకరాలకు వ్యవసాయ భూములకు అందుతుం టాయని ఉచ్చూరు వారి పాలెం రైతులు తెలిపారు.అయితే ఇటీవల దిత్వా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు తిక్క చెరువు పూర్తిగా నిండి ఉందని తెలిపారు. తిక్క చెరువు లో ఉన్న నీరును భవిష్యత్తులో అవసర నిమిత్తం కొరకు రైతులు దపాలుగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు.ప్రస్తుతం కోట మండలం వంజివాక గ్రామానికి చెందిన గంగపట్నం. చంద్రశేఖర్ రెడ్డి నీటి సంఘం అధ్యక్షులుగా ఉన్నప్పటికీ తిక్క చెరువులో ఉన్న నీటిని వృధాగా బయటకు పంపడానికి గండ్లు కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆ రైతులు తాహసిల్దార్, ఎంపీడీవో,ఇరిగేషన్ అధికారుల వద్ద వాపోయారు. తిక్కచెరువు పలువురు ఆయకట్టు రైతులు చెరువులో ఉన్న నీటిని బయటకు తీయడానికి అవకాశం లేదని గంగపట్నం చంద్రశేఖర్ రెడ్డి తో మాట్లాడగా ఆ మాటలను పట్టించుకోవడంలేదని అధికా రులు ముందు ఉచ్చూరు వారి పాలెం రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ చెరువులో ఉన్న నీటిని బయటకు తొలగిస్తే రానున్న రోజుల్లో నీరు లేక పంట పొలాలకు ఇబ్బందులు ఎదుర్కొనే సమస్య ఉంటుందని రైతులు చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో ఉన్న నీటిని బయటికి వెళ్ళనీయకుండా ఉచ్చూరు వారి పాలెం రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు.అనంతరం స్పందించిన అధికారులు తాహసిల్దార్ కటారి.జయ జయ రావు,సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి రైతులను ఆదుకోవాలని తెలి పారు.

# ఉగాది నాటికి జిల్లాకు నిర్దేశించిన 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

**ప్మాయ్ -2.0 కి సంబంధించిన అర్హత పరిశీలన ప్రక్రియ పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**




కర్నూలు, డిసెంబర్ 06 (శ్రీచక్ర): ఉగాది నాటికి జిల్లాకు నిర్దేశించిన 14 వేల ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు..శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హౌసింగ్ పురోగతిపై నియాజకవర్గ స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, కానీ ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాల పురోగతి నిరాశాజనకంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఎట్టి పరిస్థితులలోనూ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 14 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్మాయ్ -2.0 గ్రామీణ్ సర్వేలో భాగంగా మొత్తం 30,980 గృహాలను సర్వే చేయడం పూర్తయిందని, సంబంధిత గృహాలకు అర్హత పరిశీలన ప్రక్రియ పనులను చేయడంలో తుగ్గలి మండలం వారు బాగా చేశారన్నారు.. మిగిలిన మండలాలు కూడా అర్హత పరిశీలన ప్రక్రియ పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆప్షన్?3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో గుర్తించిన లోపాలను ఈ నెల 20వ తేదీలోపు సంబంధిత ఏజెన్సీలు సరిచేయాలని, గడువు దాటితే ఒప్పంద నిబంధనల ప్రకారం చర్యలు ప్రారంభిస్తామనే విషయాన్ని సంబంధిత కాంట్రాక్టర్ లకు తెలియచేయాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐహెచ్చెచ్‌ఎల్ (ఐహిల్) శాంక్షన్ అయిన వాటిలో కల్లూరు మండలం 67 శాతం పనులను బాగా పూర్తి చేశారన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఇంటింటికి వెళ్లి దశల వారీగా డబ్బులు మంజూరు అవుతాయని లబ్ధిదారులకు చెప్పడం ద్వారా ఐహెచ్చెచ్‌ఎల్ (ఐహిల్) పనులలో పురోగతి వస్తుందని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డ్వామా పిడి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు

## వాకాడు నూతన ఎస్ఐగా ఆర్ నిఖిల్ బాబు



కోట డిసెంబర్ 6 (శ్రీ చక్ర): వాకాడు కు నూతన ఎస్ ఐ గా ఆర్.నిఖిల్ బాబు పోలీస్ స్టేషన్ లో శనివారం బాధ్యతలు చేపట్టారు.అయితే ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నిఖిల్ బాబు ట్రైనింగ్ ఎస్సైగా కొద్ది నెలలుగా వాకాడు లోనే పనిచేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ నాగబాబు ను వి ఆర్ కు బదిలీ చేసినట్లు తెలిసింది.నూతన ఎస్సై లకు పోస్టింగ్ ఇచ్చే క్రమంలో నాగబాబును బదిలీ చేసినట్లు తెలిసింది.

## ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు



కోట డిసెంబర్ 6 (శ్రీ చక్ర): కోట మండలం కార్ స్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటి.వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు .అదేవిధంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించు కొని కోట,వాకాడు, చిట్టమూరు,చిల్లకూరు మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025,2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతి మండల స్థాయిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.కోట మండలానికి చెందిన అన్నీ జెడ్పి ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు మార్చి నెలలో నిర్వహించి మొదటి బహుమతి 3000 రూపాయలు, రెండవ బహుమతి 1000 రూపాయలు పోటీలో పాల్గొన్న వారికి ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. టి.శ్రీనివాసులు, కోటేశ్వరరావు,అవినాష్ నెల్లిపూడి.మురళి,మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం...,

**మాట్లాడుతున్న మిజూరు.మాధవ్, మిజూరు.మల్లిఖార్జున్ రావు...**



కోట డిసెంబర్ 6 (శ్రీ చక్ర): భారతదేశ దిక్సూచి మానవత్వ సమానత్వం కోసం పోరాడిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దామని బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మిజూరు మాధవ్ అన్నారు.భారత దేశ దిక్సూచి మానవత్వ సమానత్వం కోసం పోరాడిన ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా కోటలోబహుజనఐక్యవేదికఆధ్వర్యంలోకోటపట్టణంలో,కోట పల్లగుంట, కొక్కుపాడులో, గుణపాడులో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మిజూరు మాధవ్ నాయకులుపాల.మల్లి,పనబాక హేమంత్, మిదురు.శ్రీనివాసులు, దాసరి. అశోక్కాంబ్లె,మిజూరు.మల్లిఖార్జున్ రావు,మస్తానయ్య లు మాట్లాడుతూ రాజ్యాంగఫలాలు అనుభవిస్తున్న నేటితరం అంబేద్కర్ ఆశయాలు ,ఆలోచనలు అమలు చేయాలని,ఆయన మరణించిన రాజ్యాంగ అమలు ద్వారా బ్రతికే ఉన్నారని,అంబేద్కర్ ఆశయమైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు రాజ్యాధికారం సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ ఐక్యవేదిక నాయకులు నవకోటి. బాబు రావు,దార్ల.ఏడుకొండలు, ఏలూరు .దేసయ్య,కుదురు సూర్య, శ్రీరామ్ శంకర్,భూపాతి సాయి, గొంజి ప్రదీప్,కర్లపూడి దిలీప్, భూపతి పాలయ్య,చింతల రాజ, పామంజి .నాగేంద్ర,కార్యవర్గ సభ్యులు పనబాక.శ్రీను, రాజగోపాల్,అవినాష్, గుణపాడు యువత రేవంత్,తూపిలి.వినోద్,శ్రీనాథ్, ఈదురు.వినోద్, తూపిలి .రంజిత్, సుజిత్,తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు నూతన ఎస్ఐగా ఆర్ నిఖిల్ బాబు

కోట డిసెంబర్ 6 (శ్రీ చక్ర): వాకాడు కు నూతన ఎస్ ఐ గా ఆర్.నిఖిల్ బాబు పోలీస్ స్టేషన్ లో శనివారం బాధ్యతలు చేపట్టారు.అయితే ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నిఖిల్ బాబు ట్రైనింగ్ ఎస్సైగా కొద్ది నెలలుగా వాకాడు లోనే పనిచేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ నాగబాబు ను వి ఆర్ కు బదిలీ చేసినట్లు తెలిసింది.నూతన ఎస్సై లకు పోస్టింగ్ ఇచ్చే క్రమంలో నాగబాబును బదిలీ చేసినట్లు తెలిసింది.



## అంబేద్కర్ స్ఫూర్తితో విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా పోరాడాలి.పి.డి.ఎస్.యు పిలుపు





రామచంద్రపురం, డిసెంబర్ 6( శ్రీచక్ర)రామచంద్రపురం ఎస్సీ బాలికల హైస్కూల్, కాలేజీ హాస్టల్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. వార్డెన్లు లోవ లక్ష్మి, సీతదేవి, పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, మాజీ పీ..డీ. ఎస్. యూ నాయకుడు ప్రసాద్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా బి. సిద్ధూ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను క్రమంగా కాషాయీకరించే ప్రయత్నాలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని తెలిపారు. పాఠ్యపుస్తకాల మార్పులు, చరిత్ర వక్రీకరణ, శాస్త్రీయ దృక్పథాన్ని బలహీనపరచడం వంటి చర్యలు విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు.అంబేద్కర్ చూపిన సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామ్య రాజ్యాంగపాలన విద్యకు మార్గదర్శకాలు కావాలని, కానీ విద్యను ఒకే సిద్ధాంతపు ప్రభావంలోకి నెట్టే చర్యలు యువత భవిష్యత్తుకు ప్రమాదమని చెప్పారు. పాఠశాలలనుంచి విశ్వవిద్యాలయాల వరకు “బోధించు?సమీకరించు?పోరాడు” అనే అంబేద్కర్ మార్గాన్ని ఆచరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రేవతి, మౌనిక, నాగేశ్వరీ, సిరి, వరలక్ష్మి, విమలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ కి ఘన నివాళులు.



రామచంద్రపురం, డిసెంబర్ 6 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీసులో అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఆపార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటం పూలుమాలలు వేసి నివాళులర్పించారు.బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగించాలని,విశాల భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పాదుకొల్పిన మహనీయుడు బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగానికి రూపకల్పనలో మూల స్తంభంగా నిలిచిన అంబేద్కర్ కి హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తూ అణగారిన వర్గాలకు, మహిళలు, కార్మిక వర్గాలకు చట్టబద్ధమైన హక్కులు లభించాయి అంటే మన రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన అంశాలే కారణమని ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఈతరం తప్పనిసరిగ రాజ్యాంగ రచనలో అంబేద్కర్, ఆయన బృందం పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలని పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు . ఆ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని ఈసందర్భంగా జనసేన శ్రేణులు అన్నారు.

## సేవే తన మార్గం..బడుగులను ఆదుకోనడమే తన లక్ష్యం..

**ఆమె సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం**

**బిజెపి మైనార్టీ మహిళ రాష్ట్ర నాయకురాలు. షేక్ షబానా,**



మార్కాపురం,డిసెంబర్ 6: శ్రీ చక్రమార్కాపురం సమాజంలో కొందరు మానవతావాదులు అందిస్తున్న సేవలు ఎందరికోస్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి.తోటి మనుషులు పడుతున్న బాధలను చూసి చలించిపోయి చేతనైన మేర సాయం అందిస్తూ గొప్ప మానవత్వాన్నిచాటుకుంటున్నారు.ఏ ఆసరా లేని అనాథ పిల్లలకు మౌలికసౌకర్యాలుఅందిస్తూఅండగా ఉంటున్నారు.ఎదుటి మనిషి కన్నీరు తుడవడానికి ఏ బంధమూ ఉండనక్కర్లేదని, స్పందించే హృదయం ఉంటే చాలని నిరూపిస్తున్నారు. అంధకారమయమైన వారి జీవితాల్లో వెలుగురేఖలా నిలుస్తున్నారు మార్కాపురం పట్టణం లోని బిజెపి మైనార్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు షేక్ షబానా. కుటుంబ సభ్యుల ఆసరా లేని అనేక మంది పిల్లలను ఆదుకోవాలనే తలంపు, జన్మభూమి రుణం తీర్చుకోవాలనే భావనతో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక పాఠశాలను ఏర్పాటుచేసిన ఓ స్వచ్ఛంద సేవా సంస్థకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలను షేక్ షబానా పొందుతున్నరు . ఆమె సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక పాఠశాల నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మైనార్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు షేక్ షబానా, తెదేపా నాయకులు చిలకపాటి చిన్న హాజరయ్యారు .చలికాలం నేపథ్యంలో పాఠశాల సిబ్బంది అభ్యర్థన మేరకు దివ్యాంగులకు అవసరమైనదుప్పట్లు, దిండ్లు,చాపలను షేక్ షబానా తన ఆర్థిక సహాయంతో పాఠశాల ప్రిన్సిపల్స్ భాను,అనితల కు అందించారు.గతంలో కూడా మానసిక వికలాంగుల పాఠశాలకు అవసరమైన అవసరాలను ఎన్నో తీర్చినందుకు పాఠశాల సిబ్బంది షేక్ షబానాకు కృతజ్ఞతలు తెలిపారు.ఇటువంటి వయోవృద్ధులు, దివ్యాంగుల నడుమ ఈ కార్యక్రమం నిర్వహించి వారికి నా చేతనయినంతలో సహాయ సహకారాలు అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని షేక్ షబానా తెలిపారు.

## అటల్ సంకల్ప్ మోడీ సిద్ధి యాత్రను జయప్రదం చేయండి.

**బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధిడాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**

మార్కాపురం డిసెంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం విజయవాడ: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి పురస్కరించుకొని.. ఈ నెల 11 నుంచి 25 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న అటల్ సంకల్ప్ ? మోడీ సిద్ధి యాత్ర ఈ నెల 15 న ప్రకాశం జిల్లాలో జరగనుంది.. ఈ సందర్భంగా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.. అటల్ బిహారీ వాజ్‌పేయి గారు భారత రాజకీయాల్లో దూరదృష్టి, సమన్వయభావానికి ప్రతీక. ఆయన కలలు కన్న సుజలాం..సుఫలాం భారత్.. ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో సాకారమవుతుంది.. ఈ సందేశాన్ని ప్రజలకు చేరవేయడానికి, బీజేపీ పాలనలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో జరగనున్న కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల నుంచి పట్టణాల దాకా ప్రజల్లో ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించేందుకు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనహిత కార్యాచరణను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుందని రామచంద్రారెడ్డి తెలిపారు.యాత్రలో భాగంగా పాదయాత్రలు, ప్రజా సమావేశాలు, ఇంటింటి ప్రచారం, అటల్ జీ జీవితచరిత్ర, మోడీ ప్రభుత్వ ఆవిష్కరణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏలూరి తెలిపారు.



## బహుజన సమాజ్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం.



సంగం డిసెంబర్ 6. శ్రీ చక్ర.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ సంఘం మండలంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గం ఇంచార్జ్ టి కృష్ణ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో చేజర్ల ఇంచార్జ్ జ్యోతి మాల్యాద్రి, కొమ్మలపాటి శేషయ్య, ఆర్యవైశ్య నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక నాయకులు బత్తూరుపెంచలయ్య, గురిగేతిరు పాలు, మాముదూరు నరేష్, బద్దల మోహన్రావు కూని సురేష్పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులర్పించడం జరిగినదిఈ సందర్భంగా టి కృష్ణ మాట్లాడుతూ మరణించి 69 సంవత్సరాలు గడిచిన ఆయన సూచించిన ఆయన కోరుకున్న రాజ్యాధికారం దిశగా బహుజనులు ఆలోచించడం మానేసి ఆయన జయంతులు వర్ధన్తులు విగ్రహాలు కోసం పోరాడుతూనే కాలం గడిపారు బహుజనులు ఇకనైనా మేల్కొని ఆయన ఆశయం కోసం పుట్టిన పార్టీ అయినటువంటి బహుజన్ సమాజ్ పార్టీ ని ఆదరించవలసిందిగా కోరారు

## శ్రీ భీమేశ్వరస్వామి దర్శించుకున్న ఆర్టీఐ అధికారి సునీల్



రామచంద్రపురం,డిసెంబర్ 6 (శ్రీచక్ర)దక్షిణ కాశీ గా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామిని స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (ఆర్టీఐ )అధికారి చావలి సునీల్ దర్శించుకు న్నారు. ఈసందర్భంగా ఆయన కు ఆలయ సహాయ కమిషనర్ ,కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఆయన వెంట రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారి దేవరకొండ అఖిల , ద్రాక్షారామ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## హసన్ బాధ సర్పంచ్ సతీష్ రావు తల్లి మృతి



రామచంద్రపురం,డిసెంబర్ 6 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు తల్లి నాగిరెడ్డి నాగమణి శుక్రవారం రాత్రి పరమపదించారు. ఈమె ద్రాక్షారామ నాటక కళా పరిషత్ పూర్వపు అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ బార్య.శనివారం ఉదయం హసన్ బాద గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.దామిశెట్టి గంగాపురుషోత్తం,చింతపల్లి వీరభద్రరావు బిజెపి నాయకులు ఆకేటి శ్రీకృష్ణ,వాడ్రేవు వెంకటరావు,పుల్లెల రామమూర్తి, వార్డు సభ్యులు,అధిక సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

**సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు గ్రామీణ ఎస్సై అంకమ్మరావు అభినందనలు తెలియజేసిన పలువురు**

మార్కాపురం డిసెంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం సకాలంలో స్పందించి ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తి యొక్క ప్రాణాలు కాపాడిన పోలీసులుమార్కాపురం కనిగిరి గ్రామానికి చెందిన26'సంవత్సరాల వ్యక్తి కుటుంబ సమస్యలకారణంగా ఈరోజు ఉదయం 09:00 గంటలకు సమయంలోఆత్మహత్య చేసుకోవాలనిఉద్దేశంతోమార్కాపురం రైల్వే స్టేషన్ దగ్గరలో గల ఫ్లై ఓవర్ పైనుండి కిందకు దూకుటకు ప్రయత్నించగా ఆ మార్గంవైపు వెళుతున్న ఒక వ్యక్తి డయల్ 112 కు కాల్ చేయగా, వెంటనే అప్రమత్తమైన పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తగిన సమాచారమును సంబంధింత అధికారులకు తెలియపరచగా . వెంటనే సంబంధించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు మరియు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై అంకమ్మ రావు తన సిబ్బందితో వ్యక్తి ఉన్నఫ్లైఓవర్ వద్దకు చేరుకొని అతని ప్రాణాలను కాపాడడం జరిగింది. ఆ తర్వాత అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి, మానసికంగా ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు అప్పగించారు.వెంటనే స్పందించి వ్యక్తి యొక్క ప్రాణాలను చాకచక్యంతో కాపాడిన పోలీసులకు అతని కుటుంబ సభ్యులుకృతజ్ఞతల ుతెలియజేశారు. విధి నిర్వహణలో మంచి పనితీరు కనబర్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, రూరల్ పోలీస్ ఎస్సై అంకమ్మ రావు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీశ్రీ .వి .హర్షవంర్ధన్రాజు,ఐపీఎస్.,



## ప్రతిపక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి. సయ్యద్ గౌస్ మొహిద్దిన్**



మార్కాపురం డిసెంబర్ 6 శ్రీ చక్ర మార్కాపురం పట్టణంలోని షాదీ ఖానా నిర్మాణం పూర్తిచేయాల్సింది పోయి మార్కాపురం లో కూటమి నాయకులు ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం నాడు ఒక ప్రకటన లో సూచించారు.ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో రెండేళ్లకు పైగా కరోనా ప్రభావంతో ఆర్థిక పరిస్థితులు అతలాకుతలమయిందని గుర్తుచేశారు.ఈ పరిస్థితుల్లోనూ అటు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే? ఇటు మార్కాపురం పట్టణంలోని షాదీ ఖానా నిర్మాణానికి వైసీపీ సర్కార్ నిధులు కేటాయిస్తూ వచ్చిందన్నారు. దాదాపు నిర్మాణం పూర్తయ్యే దశకు ముందు ఎన్నికలు రావడం పనులు ఆగిపోవడం జరిగిందన్నారు.ఈ షాదీ ఖానా నిర్మాణానికి గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇన్చార్జ్ అన్నా రాంబాబు కూడా స్వంతంగా నిధులు కేటాయించి వాటిని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని,కానీ అంతలోనే ఎన్నికల కోడ్ రావడం పనులు ఆగిపోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ లోపు మోసపూరిత హామీలతో టీడీపీ నాయకత్వంలోని కూటమి సర్కార్ వచ్చిందని ఆయన పేర్కొన్నారు.అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విమర్శలు మాని షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేసి ముస్లిం ల మన్ననలు పొందేందుకు కృషి చేయాలన్నారు.తమ వైసీపీ ప్రభుత్వం హయాంలో విమర్శలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలకే పెద్ద పీటవేశామని ఆయన గుర్తుచేశారు.వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి కృషి చేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.కరోనా పరిస్థితులు రాకపోయివుంటే మార్కాపురం పట్టణంలో షాదీ ఖానా నిర్మాణం పనులు వైసీపీ ప్రభుత్వం ఎపుడో పూర్తిచేసేదని ఆయన పేర్కొన్నారు.మెడికల్ కాలేజీలను పిపిపి విధానం అంటూ తీసుకు వచ్చిన జీవో పేద ప్రజల కు అంత ఉపయోగకరం లేదని పేర్కొన్నారు.15 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు చేయని సంక్షేమం వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఐదు సంవత్సరాలలోనే చేసి చూపారని గుర్తు చేశారు.. ప్రతిపక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని కూటమి ప్రభుత్వానికి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ గా షేక్ మహా బూబ్ వలి నియామకం

**షర్మిలమ్మ చేతుల మీదగానియామక పత్రంఅందుకున్న షేక్ మహబూబ్**



మార్కాపురం డిసెంబర్ 6 శ్రీ చక్రమార్కాపురం ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెం ట్ నూతన చైర్మన్ గా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తర్లపాడుమండలంతుమ్మలచెరువు గ్రామానికి చెందిన ఎక్స్ సర్వీస్ మెన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెం ట్ పూర్వ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన షేక్ మహబూబ్ వలి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్గా నీ నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారు నియామక పత్రాన్ని విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూలి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినం దులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ షేక్ మస్తాన్ వలి గారికి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు షాలిదాదా గాంధీ గారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గారికి కృతజ్ఞతలు తెలిపారు, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మహబూబ్ వలి తెలిపారు.

# ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ

అమలాపురం, డిసెంబర్ 6,ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. డాలర్ల పంటగా పేరు గడించిన ఆక్వా పరిశ్రమ వరుస ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలో రాష్ట్రానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోన్న ఆక్వా పరిశ్రమ మొత్తం మీద నష్టాల ఊబిలోకి వెళ్తోంది. మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన టారీఫ్ బాదుడుకు కుదేలైన ఏపీలోని ఆక్వా రంగం. ఎక్స్ ఫోర్టర్ల సిండికేట్‌కు మరింత నష్టపోయి లబోదిబో మంటోంది. ఇప్పుడు అనుకూలించని వాతావరణం మరో రకంగా దెబ్బతీసింది. నాణ్యత లేని సీడ్‌ను అంటగట్టిన హేచరీల నిర్వాకానికి ఆక్వా రైతులు మరింత నష్టాల ఊబిలోకి వెళ్లిపోయే పరిస్థితి దాపురించింది. నాణ్యత లేని సీడ్ కారణంగా రోజులు గడుస్తున్నా రొయ్యల ఎదుగుదల్లో ఎటువంటి మార్పు లేకపోగా పెట్టుబడి మాత్రం నీళ్లలో పోసినట్టుంది. నాసిరకం సీడ్‌ను చెరువుల్లో వేయడం ద్వారా పెట్టిన పెట్టుబడితోపాటు పంటకాల వ్యవధి నష్టపోతుండగా ఈ వైరస్ మూలాలు తొలగించుకునేందుకు డిస్ ఇన్ఫెక్షన్ ఖర్చుకు మరో రూ.30వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు..అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆక్వా రైతులకు ఇప్పుడు పిడుగులాంటి నిజం తెలిసి లబోదిబో మంటున్నారు. ఎన్నో ఆశలతో చెరువుల్లో సీడ్ వేసిన రైతులకు 40 రోజుల నుంచి 60 రోజుల కాల వ్యవధి దాటుతున్నా 200 కౌంట్‌ను దాటి రావడం లేదు. చెరువుల్లో రోజూ వారీ మేత చల్లడం, ఏరియేటర్ల నిర్వహణ, ఇతర మందులు వేయడం అన్నీ సజావుగా జరుగుతున్నా ఎదగని రొయ్యలను చూసిన రైతులు కంగారుపడుతున్నారు. ఏమయ్యిందా అన్న అనుమానంతో సర్టిఫైడ్ ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. దీంతో అసలు రంగు బయట పడింది. పరీక్షకు పంపిన రొయ్యల్లో ఈహెచ్‌పీ తెగులు ఉన్నట్లు వెల్లడైంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో చాలా మంది రైతులు బాపట్లకు చెందిన హేచరీ నుంచి సీడ్‌ను కొనుగోలు చేశారు. చెయ్యేరుకు చెందిన నాగు అనే రైతు ఈ హేచరీ నుంచి ఈ ఏడాది అక్టోబర్ 8, 9 తేదీల్లో 57.81లక్షల సీడ్‌ను కొనుగోలు చేశాడు. చెరువుల్లో వేసిన రొయ్యపిల్ల ఎటువంటి ఎదుగుదల కనిపించకపోయేసరికి అనుమానంతో నవంబర్ 6న శ్రీ కోనసీమ పీసీఆర్ ఆక్వా ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. రిజల్ట్‌లో ఈహెచ్‌పీ పాజిటీవ్ రాగా హేచరీ సీడ్ నాణ్యత లేనిదని తేలిందని రైతులు వాపోయారు. వారు సరఫరా చేసిన సీడ్‌లో నాణ్యత లేదని, ఈహెచ్‌పీ పాజిటీవ్ ఉన్న సీడ్ అని తెలిసినా కూడా సదరు హేచరీ ఉద్దేశ్యపూర్వకంగానే రైతులను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా తెగులు సోకిన సీడ్‌ను సదరు హేచరీ అంటగట్టడం వల్లనే తామంతా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నాణ్యత లేని సీడ్‌ను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకున్నబాపట్ల హేచరీపై నవంబర్ 22న కోనసీమ జిల్లా ఫిషరీష్ జేడీకు చెయ్యేరు రైతులు ఫిర్యాదు చేశారు. నాణ్యత కలిగిన సీడ్ అనిచెప్పి వ్యాధి ఉన్నది అంటగట్టిందని, నమ్మిన రైతులను మోసం చేయడమే కాకుండా రైతుల నష్టాలకు కారణం అయ్యిందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా నష్టపోయిన రైతులకు పూర్తి పెట్టుబడి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్టేట్ ఫిషరీస్ కో ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డికి చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.. ఈహెచ్‌పీ వ్యాధి సీడ్‌తో నష్టపోయామని చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ రైతుల ఫిర్యాదుతో బుధవారం ఎన్ఎస్‌పీఏడీ, సిఫ్ట్ బృందాలు తనిఖీలు చేశాయి. చెయ్యేరు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఈహెచ్‌పీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. చెయ్యేరులోని 8 అనుమానిత చెరువుల్లోనుంచి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దాదాపు అన్ని చెరువులు 40 నుంచి 60 రోజుల కల్చర్ దశలో ఉండగా 90 నుంచి 100 కౌంట్ ఉండాల్సి ఉండగా ఎదుగుదల లేక 180 నుంచి 200 కౌంట్ కనిపించింది. మొత్తం మీద నాణ్యత లేని సీడ్ వల్లనే రైతులు ఈ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఆక్వాకల్చర్‌లో (ముఖ్యంగా రొయ్య సాగులో) చాలా భయం కలిగించే వైరస్ ఈహెచ్‌పీ. ఇది ఒక మైక్రోస్పోరిడియన్ పరాన్నజీవి. ఇది వైరస్ కాదు కానీ చాలా మంది రైతులు దీన్ని "ఇఊఖ వైరస్" అనే అంటారు. ఈహెచ్‌పీ వల్ల రొయ్యల హెపటోపాంక్రియాస్ ని దెబ్బతీస్తుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. రొయ్యలు చిన్నగానే ఉండిపోతాయి, 60–80 రోజులకే 10–15 గ్రాములు కూడా రాకపోవచ్చు. మరణం ఎక్కువగా ఉండదు కానీ ఉత్పత్తి భారీగా పడిపోతుంది. 30 శాతం నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. రొయ్యలు పెరగడం ఆగిపోవడం, పొట్ట ఖాళీగా ఉండటం, గట్ కనిపించకపోవడం, రొయ్యల సైజు ఒకేలా లేకపోవడం, మెత్తని షెల్, శరీరం లేత రంగు, వైట్ ఫీకల్స్ కొన్నిసార్లు కలిసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈహెచ్‌పీ వ్యాధితో ఉన్న నాసిరకం సీడ్‌ను రైతులకు అంటగడుతున్న హేచరీ మోసాలపై ఏపీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈహెచ్‌పీ వ్యాధి ఉన్న సీడ్‌ను బాపట్లకు చెందిన హేచరీ అంటగట్టి మోసం చేసింది. దీనిపై ఇప్పటికే పిర్యాదు చేసినా అధికారులు ఆ హేచరీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. ఈ హేచరీలో సీడ్ కొనుగోలు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇటువంటి హేచరీలను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదుచేసి లైసెన్స్‌లు రద్దు చేయాలి.

# ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

ఏలూరు,డిసెంబర్ 6, వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రోసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయించారు. చాలా చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యధేచ్ఛగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అశోక్ లేలాండ్ వ్యానులో మండపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ సత్యనారాయణ వద్ద నుంచి ఈ వ్యాను బియ్యం లోడుతో బయలుదేరగా అడ్డుకుని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం లోడుతో ఉన్న వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు రేషన్ డీలర్ సత్యనారాయణ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎటువంటి పటిష్ట చర్యలు తీసుకుంటున్నప్పటికీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ప్రముఖంగా రేషన్ డీలర్ల పాత్ర చాలా కీలకంగా ఉందని ఇటీవల జరిగిన ఘటనల్లో స్పష్టం అవుతోంది. రేషన్ డిపోలకు వచ్చిన సరకును ఈ పోస్ యంత్రాల ద్వారా కార్డుదారుని వేలి ముద్రలను తీసుకుని రేషన్ ఇవ్వాల్సి ఉండగా చాలా మంది రేషన్ బియ్యం తినక ఎంతో కొంతకు రేషన్ డీలరుకు విక్రయించేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కూడబెట్టి ఇలా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించే ముఠాకు లాభానికి అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి కొంత మంది కార్డుదారులు పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తుండగా ఇదే అదనుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన బియ్యాన్ని అధిక రేట్లకు అమ్ముకుంటున్న కొంత మంది రేషన్ డీలర్లు కూడా కారణంగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..పీడీఎస్ బియ్యం పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఈ సెక్షన్లపై నమోదైన కేసుల్లో చాలా మంది చాలా సునాయాసంగా బయట పడగలగడం వల్ల బయటకు వచ్చి మళ్లీ ఇదే



అక్రమ మార్గంలో వెళ్తున్నారు. అందుకే చాలా మంది పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారిలో ఎక్కువగా పాత నేరస్తులే ఉండడం పరిపాటిగా మారింది. గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈతరహా చట్టాల అమలుతోనే ఎంతో కొంత పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కట్టడి అయ్యే అవకాశాలున్నాయని, లేకపోతే అక్రమ మార్గంలో తరలిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డకట్ట వేయలేమని పలువురు హితవు పలుకుతున్నారు.

# 2029 ఎన్నికల కోసం వ్యూహరచనలు

కడప డిసెంబర్ 6,జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నారు. అది కూడా ఇక్కడ కాదు. పక్క రాష్ట్రంలో ఉండి 2029 ఎన్నికల్లో ఎలా గెలుపొందాలి అనే దానిపై వ్యూహరచన చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరులోనే గడుపుతున్నారు. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లికి వస్తున్నారు. మధ్యలో విదేశీ పర్యటనలతో పాటు విపత్తులు సమయంలో మాత్రం తాడేపల్లి ముఖం చూడడం లేదు. కానీ ఇటీవల మాత్రం తాడేపల్లి వస్తున్న క్రమంలో పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బెంగళూరు బయలుదేరే వెళ్లే ముందు ప్రెస్ మీట్ పెడుతున్నారు. అందులో వారాంతపు అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే ప్రభుత్వ వైఫల్యాలు కంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకి ఎక్కువగా పరిమితం అవుతున్నారు. లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు అంటూ కొన్ని రకాల విమర్శలు అయితే చేస్తున్నారు. కానీ బెంగళూరులోనే ఎక్కువగా గడుపుతుండడం పై సొంత పార్టీ శ్రేణుల్లో కూడా విస్మయం వ్యక్తం అవుతుంది.పార్ట్ టైం నేతలు అంటూ చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేసేవారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయన చేస్తోంది కూడా అదే. 2019 నుంచి 2024 మధ్య చంద్రబాబు తో పాటు పవన్ ఎక్కువగా హైదరాబాదు నుంచి వచ్చేవారు. దానిని గుర్తు చేస్తూ పార్ట్ టైం లీడర్స్ అంటూ వ్యాఖ్యానించేవారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్ విడిచి పెట్టడం లేదు. అయితే అక్కడ ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు ఆ మధ్యలో ప్రచారం సాగింది. ఎందుకంటే అక్కడ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కూడా. అందుకే అప్పట్లో అలా ప్రచారం సాగింది. అయితే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే జగన్మోహన్ రెడ్డి డీకే శివకుమార్ ద్వారా చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అందుకే ఇప్పుడు సొంత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం.బెంగళూరు యలహంక ప్యాలెస్ కునేషనల్ మీడియా ప్రతినిధులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు పేరు మోసిన మీడియా ఛానల్ ప్రతినిధులు ఎక్కువగా వస్తున్నట్లు బెంగళూరు వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 2019 నుంచి 2024 మధ్య ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి నేషనల్ మీడియాతోనే టచ్ లో ఉండేవారు. ఓ పేరు మోసిన ఛానల్ అయితే ప్యాకేజీ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అందుకే 2024 ఎన్నికల వరకు ఎటువంటి సర్వే నేషనల్ మీడియా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు ఇచ్చేవి. కానీ ఎన్నికల ముంగిట వాటి పరిస్థితి మారింది. ఎందుకంటే ప్రజాభిప్రాయం చెప్పాలి. లేకుంటే క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అందుకే వాస్తవ ఫలితాలు అప్పట్లో ఇచ్చాయి నేషనల్ మీడియా సంస్థలు. అయితే ఇప్పుడు అదే నేషనల్ మీడియా సంస్థలు ఎలాహంక ప్యాలెస్ కు క్యూ కడుతుండడంతో.. తప్పకుండా అనుకూల ఫలితాలతో సర్వే లు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ రెండేళ్ల కూటమి పాలనపై ఫలితాలు వెల్లడించినా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనితీరు మెరుగుపడిందని చెప్పినా అది యలహంక ప్యాలెస్ ఒప్పందాలేనని స్పష్టమవుతుంది.

# టీడీపీ వశమైన మండలి

విజయవాడ డిసెంబర్ 6, ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ కూటమి పావులు కదుపుతోంది. ఇటువంటి సమయంలో శాసనమండలిలో ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం వైపు శాసనమండలి చైర్మన్ మొగ్గు చూపుతున్నారు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనమండలి చైర్మన్. ఆ రాజీనామాలు ఆమోదిస్తే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుతుంది. మరికొందరు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి శాసనమండలిని తమ వైపు తిప్పుకోనుంది కూటమి ప్రభుత్వం. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత డ్యామేజ్ జరుగుతుంది. ఇన్ని రోజులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదించక పోవడానికి అదే కారణం. కోర్టు జోక్యంతో ఇప్పుడు ఓ అయిదుగురు రాజీనామాలకు చైర్మన్ ఆమోదం తెలిపారు. అయితే జాకీయాఖానం రాజీనామాతో పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఉపసహరించుకున్నారు. ఎందుకంటే ఆమెకు మరో ఆరు నెలల మాత్రమే పదవీకాలం ఉంది. ఆమె రాజీనామా చేసిన ఉప ఎన్నిక రాదట.శాసనమండలి ద్వారా రాజకీయాలను చేయాలనుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఆ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన నాటికి శాసనమండలిలో ఆ పార్టీకి ఉన్న బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఈ 18 నెలల కాలంలో ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేశారు. దీంతో వైసిపి బలం 32 కు చేరుకుంది. అయితే తాజాగా ఈ ఐదుగురు ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదంతో ఆ సంఖ్య 27కు చేరుకోనుంది. అయితే ఇదే అదునుగా మరో నాలుగురు ఐదుగురు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయిస్తే.. కూటమి బలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే అధిగమిస్తుంది. ఆ మరు క్షణం మాత్రం శాసనమండలి కూటమి వశం అవుతుందిశాసనమండలి చైర్మన్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోసేన్ రాజు ఉన్నారు. ఆయన పదవీకాలం 2028 చివరి వరకు ఉంది. ఆపై శాసనమండలి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఆ బలం చెక్కుచెదరకూడదని వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాను నివేదికగా చేసుకుంది. అందుకే శాసనమండలి పై ఫుల్ ఫోకస్ పెట్టింది కూటమి. ఈ ఐదుగురు రాజీనామాను అధికారికంగా ఆమోదించిన మరుక్షణం మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేసే అవకాశం ఉంది. వారి రాజీనామాలను సైతం ఆమోదిస్తే శాసనమండలిని చేజిక్కించుకోనుంది తెలుగుదేశం కూటమి.


# ఖాళీ కడుపుతో వీటిని తిని చూడండి..!!




మొలకెత్తిన పెసలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వీటిని మొలకెత్తించి లేదా నానబెట్టి తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపవుతాయని నిపుణులు చెబుతారు. విటమిన్లు, ఖనిజాలతో నిండిన మొలకెత్తిన పెసలు అనేక అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నానబెట్టడం వల్ల మొలకెత్తిన మూంగ్ దాల్ ను ఉదయమే ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అదనపు ప్రయోజనాలు కలుగుతాయి. మొలకెత్తిన పెసలు జీర్ణక్రియకు ఎంతగానో సహాయపడతాయి. మొలకెత్తే ప్రక్రియ సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లను విడగొడుతుంది. తద్వారా శరీరం వాటిని సులభంగా జీర్ణం చేసుకుంటుంది. ఇది పొట్ట ఉబ్బరం, గ్యాస్‌ను తగ్గించడంతో పాటు, పోషకాలను మెరుగ్గా గ్రహించేలా ప్రోత్సహిస్తుంది. మొలకెత్తిన పెసలను రోజువారీగా తీసుకోవడం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇవి విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో పుష్కలంగా ఉంటాయి. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ ఉత్పత్తులు లైఫ్ స్టైల్ జిల్లా వార్తలు క్రీడలు వీడియో వార్తలు రాష్ట్ర వార్తలు విజ్ఞానశాస్త్రం' ముఖ్యంగా విటమిన్ సీ, విటమిన్ ఏ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన చర్మం కోసం యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండే ఆహారం ముఖ్యం. మొలకెత్తిన పెసలు ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్‌తో సహా యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇవి చర్మాన్ని ఫ్రీ-రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇందులో ఉండే విటమిన్ ఈ చర్మానికి పోషణ అందించి, కాంతిమంతంగా ఉండేలా చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి మొలకెత్తిన పెసలు ఉత్తమ ఎంపిక. వీటిలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడటంతో పాటు, కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మొత్తం కేలరీల వినియోగాన్ని తగ్గిస్తుంది. అధిక ఫైబర్ ఆహారం ఆకలిని నియంత్రించి, ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా బరువు తగ్గడానికి, నిర్వహణకు గణనీయంగా సహాయపడుతుంది. ఇవి యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఈ పోషకాలు రక్తపోటును నియంత్రించి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఫలితంగా గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారించినట్టవుతుంది. మొలకెత్తిన పెసలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో తోడ్పడతాయి. వాటి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అధిక ఫైబర్ దీనికి కారణం. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వలన, ఇవి ఇతర అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల మాదిరిగా కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా, స్థిరంగా పెంచుతాయి. ఇది డయాబెటిస్ నియంత్రణకు ఎంతో ప్రయోజనకరం.

## మటన్ లివర్ లొట్టలేసుకుంటూ తింటున్నారా

మేక లివర్ లో ఎన్నో పోషకాలు ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్ వంటివి సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ ఏ, బీ, డీ.. ముఖ్యంగా బీ12, ఫోలేట్ ఇందులో అధికం. ఈ విటమిన్లు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటానికి, శక్తిమంతమైన జీవక్రియకు సహాయపడటానికి, నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి అత్యవసరం కూడా. రోజువారీ ఆహారంలో లివర్ ను చేర్చుకోవడం కొన్ని రకాల సాధారణ రోగాలకు దూరంగా ఉండొచ్చు. శరీర కణజాలాల పెరుగుదల, మరమ్మత్తుకు ప్రోటీన్ అత్యవసరం. మేక కాలేయం అధిక-నాణ్యత గల ప్రోటీన్‌కు అద్భుతమైన మూలం. ఇది శరీరానికి అవసరమైన అన్ని అమైనో ఆమ్లాలను అందిస్తుంది. వివిధ శారీరక దృఢత్వానికి సహాయపడుతుంది. ప్రత్యేకించి- అథ్లెట్లు, క్రీడాకారుల తరహా జీవనశైలిని గడిపేవారు మేక లివర్ ను తీసుకోవడం ఎంతో ఉపయోగకరం. ఇది కండరాలకు అదనపు బలాన్ని, శక్తిని అందిస్తుంది. . జంతు ఉత్పత్తుల్లో లభించే ఈ ఐరన్‌ను మానవ శరీరం సులభంగా గ్రహిస్తుంది. త్వరగా జీర్ణం అవుతుంది. హిమోగ్లోబిన్‌లో ఐరన్ ఒక భాగం. ఇది శరీరమంతటా ఆక్సిజన్‌ను చేరవేస్తుంది. తగినంత ఐరన్ తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన రక్త కణాలు శరీరంలో వృద్ధి చెందుతాయి. మేక కాలేయంలో ఉండే విటమిన్ బీ, బీ12, ఫోలేట్, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు ఆరోగ్యానికి దోహదపడుతుంది. విటమిన్ బీ12 ముఖ్యంగా నరాల కణాల ఆరోగ్యాన్ని కాపాడటానికి, న్యూరోట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా మేక కాలేయాన్ని తీసుకోవడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపరచుకోవచ్చు. వయస్సు మీద పడేకొద్దీ తలెత్తే జ్ఞాపక క్షీణత ప్రమాదాన్ని తగ్గించవచ్చు.కాలేయంలో సమృద్ధిగా లభించే విటమిన్ ఏ బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. చర్మం, శ్లేష్మ పొరల ఆరోగ్యానికి విటమిన్ ఏ అవసరం. ఇవి సూక్ష్మక్రిములకు వ్యతిరేకంగా రక్షా కవచంగా పనిచేస్తాయి. ఇది రోగనిరోధక కణాల పెరుగుదల, పనితీరుకు కూడా అవసరం కూడా. తద్వారా శరీరాన్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. మేక కాలేయాన్ని రోజూ తీసుకోవడం వల్ల పోషక సమృద్ధి, ప్రోటీన్, ఐరన్ లెవెల్, మెదడు ఆరోగ్యం, రోగనిరోధక శక్తివి శరీరానికి అందుతాయి. మేక కాలేయం వల్ల శరీరానికి కలిగే ఆరోగ్యకరమైన ప్రయోజనాల గురించి తెలియజేయడమే ఈ కథనం ఉద్దేశం. మేక కాలేయం వంటి అవయవ సంబంధిత మాంసాలను మితంగా, సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ఏవైనా ముఖ్యమైన ఆహార మార్పులు చేసే ముందు ఆరోగ్య/పోషకాహార నిపుణుడి సలహా తీసుకోవాలి.






# టీ తాగుతూ దమ్ము కొడుతున్నారా.. అయితే, ఇది ఖచ్చితంగా తెలుసుకోవాల్సిందే..!!



చాలా మందికి టీ తాగేటప్పుడు ధూమపానం చేసే అలవాటు ఉంటుంది. టీ తాగుతూ ధూమపానం చేస్తుంటారు. రిలాక్స్‌గా ఉండటం కోసం ఇలా చేసేవారు ఉన్నారు. అయితే, టీ తాగుతూ ధూమ పానం చేయడం ఆరోగ్యానికి అత్యంత హానికరం అని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగానే ధూమపానం క్యాన్సర్‌కు కారణం. అలాంటి తరుణంలో ధూమపానం చేస్తూ టీ సేవించడం మరింత ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. టీ, సిగరెట్ కలయిక ఆరోగ్య ప్రమాదాలను మరింత రెట్టింపు చేస్తుందని హెచ్చరిస్తున్నారు. టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా అధ్యయనం ప్రకారం... టీతో కలిపి సిగరెట్ తాగడం వల్ల అన్నవాహిక క్యాన్సర్ వచ్చే ప్రమాదం 30 శాతం పెరుగుతుందని అన్నల్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్ నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, వేడి టీ జీర్ణ కణాలను దెబ్బతీస్తుందని, టీ-సిగరెట్‌ను కలిపి తాగడం వల్ల శరీరంలో కణాలు దెబ్బతినే ప్రమాదం రెండు రెట్లు పెరుగుతుందని పరిశోధన తేల్చింది. టీలో కెఫీన్ ఉంటుందని, దీని వల్ల కడుపులో జీర్ణక్రియకు సహాయపడే ప్రత్యేక యాసిడ్ ఉత్పత్తి అవు తుందని, అయితే ఎక్కువ కెఫిన్ కడుపులోకి చేరితే హానికరం అంటున్నారు నిపుణులు. సిగరెట్ లో నికోటిన్ ఉంటుందని.. టీ, సిగరెట్ రెండూ రక్తపోటును పెంచుతాయని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.దీంతో, గుండె కొట్టుకునే వేగాన్ని పెంచుతాయని, రక్తనాళాలపై ప్రభావం చూపుతాయి. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ మరియు ఇతర హృదయ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగే అవకాశం ఉంటుంది. టీ, సిగరెట్ కలిసి తీసుకోవడం వల్ల అజీర్తి, మలబద్ధకం, అల్సర్స్ లాంటి ఇతర జీర్ణవ్యవస్థ సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండు కలిపి తీసుకోవటం వలన గుండెపోటు ప్రమాదం, అన్నవాహిక క్యాన్సర్, గొంతు క్యాన్సర్, కడుపు పూత, నపుంసకత్వము, వంధ్యత్వం యొక్క ప్రమాదం, చేతులు, కాళ్ల పూత, జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రమాదం, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ ప్రమాదం, తక్కువ ఆయుర్దాయం, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో.. ఇప్పటి వరకు ఈ రెండు కలిపి తీసుకోవటం అలవాటు ఉన్న వారు వెంటనే మానుకోవటం మంచిదని సూచిస్తున్నారు.

# ప్రతీరోజూ ఉదయాన్నే రెండు ఆకులు తినండి.. డయాబెటిస్, బరువు కంట్రోల్!



జామ.. పండ్ల జాతి రకం మొక్క. జామ పండ్లు మాత్రమే కాదు జామ ఆకులు కూడా తినొచ్చు. జామ ఆకులు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. శతాబ్దాలుగా సంప్రదాయ వైద్యంలో కూడా జామ ఆకులు ఒక కీలక భూమిక పోషిస్తున్నాయి. వీటిలో ఉండే ఔషధ గుణాలు మన శరీరానికి మేలు చేస్తాయి. ఇక ఇదే విషయాన్ని అనేక పరిశోధనలు సైతం ధ్రువీకరించాయి. జామ ఆకులతో జీర్ణ వ్యవస్థకు మేలు జామ ఆకుల్లో ఉండే పోషకాలు, యాంటీ మైక్రోబియల్ సమ్మేళనాలు మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. మనలో రోగ నిరోధక శక్తిని పెంపు చేస్తాయి. పేగులలో ఉన్న చెడు బ్యాక్టీరియాతో పోరాడి కడుపుబ్బరం, అతిసారం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఇక జామ ఆకుల్లో ఉండే క్వెర్సెటిన్, విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ ప్రత్యేక అంతర్దృష్టి జాతీయ వార్తలు క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు అంతర్జాతీయ వార్తలు డయాబెటిస్ కు, గుండె జబ్బులకు బెస్ట్ జామ ఆకులు శరీరంలో గ్లూకోజ్ శోషణ ను క్రమబద్ధీకరించి టైప్ టు డయాబెటిస్ తో బాధపడే వారికి, ప్రీ డయాబెటిస్ తో బాధపడే వారికి మేలు చేస్తాయి. క్రమం తప్పకుండా రెండు జామాకులను తింటే మన శరీరంలోని ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక జామ ఆకులు చర్మ ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తాయి. 3 జామ ఆకులతో బరువుకు చెక్ జామ ఆకులలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మన చర్మానికి సహజ మెరుపుని ఇస్తాయి. మొటిమలు రాకుండా నివారిస్తాయి. నోటి పూత, అల్సర్ల సమస్యకు పరిష్కారాన్ని సూచిస్తాయి. నోటి పరిశుభ్రతకు కూడా ఉపయోగపడతాయి. జామ ఆకులను తిన్నట్లయితే మహిళలలో రుతుస్రావం నొప్పి కాస్త తగ్గుతుంది. అంతే కాదు జామాకులు బరువు నియంత్రణకు దోహదం చేస్తాయి. జామ ఆకులను వాడాలంటే జాగ్రత్త మనం తీసుకునే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు షుగర్స్ గా మారకుండా నిరోధించడానికి ఇవి దోహదం చేస్తాయి. అయితే క్రమం తప్పకుండా ఒక రెండు జామాకులను మాత్రం తీసుకుంటే సరిపోతుంది. అధిక మోతాదులో దీర్ఘకాలంగా ఉపయోగించడం వల్ల ఒక్కోసారి ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉంది. కనుక జామాకులను ప్రతిరోజు వాడాలనుకునే వారు ఆయుర్వేద వైద్య నిపుణులను సంప్రదించిన తర్వాత మొదలు పెట్టండి.

# అతిగా తలస్నానం చేయుటం వలన జుట్టు ఏం అవుతుందో తెలుసా!



జుట్టు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. జుట్టు ఆరోగ్యం కోసం చేయవలసిన పనులను, తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉంది. చాలామంది తరచూ తలస్నానం చేస్తూ ఉంటారు. దీనివల్ల జుట్టు మురికి పోయి ఆరోగ్యంగా ఉంటుందని భావిస్తారు. అయితే అతిగా తలస్నానం చేయడం అనేది జుట్టుకు నష్టం చేకూరుస్తుందని డెర్మటాలజిస్ట్ లు చెబుతున్నారు. అతిగా తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు అతిగా తలస్నానం చేయడం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు ఏమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం.తరచుగా జుట్టు కడగడం వల్ల, అతిగా తలస్నానం చేయడం వల్ల తల ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతారు. రోజువారీ జుట్టు సంరక్షణ, తల ఆరోగ్యం మధ్య సంబంధాన్ని వివరిస్తూ, ప్రజలు గమనించాల్సిన సంకేతాలను ఇది తెలియజేస్తుంది.తరచుగా జుట్టు కడగడం వల్ల, అతిగా తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు చాలానే ఉన్నాయి. అతిగా తలస్నానం చేస్తే జరిగే నష్టాలు ఇవే తలస్నానం చేయడానికి ఉపయోగించే కెమికల్ షాంపూలతో జుట్టు ఆరోగ్యం పాడవుతుంది. జుట్టు రాలిపోతుంది. జుట్టు నిర్జీవంగా మారుతుంది. జుట్టు పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచడం కోసం చేసే ఈ అలవాటు కూడా తల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. దీనివల్ల తలచర్మం ఎక్కువగా పొడిబారిపోతుంది. స్కాల్ప్ లో మనకు కావలసిన సహజ నూనె పూర్తిగా పోతుంది . అతిగా తలస్నానం చేయడం వల్ల తల చర్మం మరింత ఎక్కువ ఆయిల్ ను ఉత్పత్తి చేస్తుంది. అతిగా తలస్నానం చేస్తే జుట్టు తెగిపోయే ప్రమాదం ఫలితంగా జుట్టు త్వరగా ఆయిలీగా మారుతుంది. రూట్స్ వద్ద జుట్టు బలహీనపడుతుంది. జుట్టు తెగిపోయే ప్రమాదం పెరుగుతుంది. కొత్తగా వచ్చే జుట్టు కూడా బలహీనంగా తయారవుతుంది. అతిగా కడగడం వల్ల జుట్టు సహజసిద్ధమైన తేమను కోల్పోతుంది.

# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియాకు గుడ్‌న్యూస్.. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడేందుకు అనీఇ గ్రీన్ సిగ్నల్..!

దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌లో టీమిండియా టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అందుబాటులో ఉండనున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో మెడ గాయం కారణంగా టెస్ట్‌లతో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (అనీఇ)లో రీహాబిలిటేషన్‌లో కెప్టెన్ తాజాగా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. గిల్ అన్ని ఫార్మాట్లలో ఆడేందుకు పూర్తిగా సిద్ధమయ్యాడని వైద్యులు ప్రకటించారు. గిల్ పోటీ క్రికెట్‌లోకి తిరిగి




వచ్చేందుకు అవసరమైన అన్ని ఫిట్‌నెస్, ప్రమాణాలను పూర్తి చేసినట్లు తెలిపారు. అతను కోలుకునే ప్రక్రియను వైద్యులు నిశితంగా పరిశీలించారు. ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని నివేదించారు. శుభ్‌మన్ గిల్‌ను అధికారికంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి విడుదల చేయనున్నారు. డిసెంబర్ 9 నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న ఐదు మ్యాచుల టీ20 సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే టీ20 సిరీస్‌కు అందుబాటులో ఉంటాడని సెలక్షన్ సమయంలో బీసీసీఐ స్పష్టం చేసింది. తాజాగా ఫిట్‌నెస్ సాధించడంతో ఇక టీ20 సిరీస్‌లో కనివించనున్నాడు.గిల్ దక్షిణాఫ్రికాతో జరిగిన కోల్‌కతా టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో గాయం కారణంగా రిటైర్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. రెండి టెస్టుతో పాటు వన్డే సిరీస్‌కు సైతం దూరమయ్యాడు. ఈ వారం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం భారత్, దక్షిణాఫ్రికా జట్లు మూడు వన్డేల సిరీస్‌లో తలపడుతున్నాయి. రాంచీలో భారత్, రాయ్‌పూర్ వన్డేలో విజయం సాధించి ఈ సిరీస్‌లో 1-1తో సమానంగా ఉన్నాయి. శనివారం విశాఖపట్నం వేదికగా మూడో వన్డే జరుగున్నది. ఈ నిర్ణయాత్మక మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను కైవలం చేసుకోవాలని రెండు జట్లు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 9 నుంచి టీ20 సిరీస్ ప్రారంభం కానున్నది. తొలి మ్యాచ్ కటక్‌లో, డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో రెండో మ్యాచ్.. మిగతా మూడు మ్యాచులు 14న ధర్మశాల, 17న లక్నో, 19న అహ్మదాబాద్‌లో రెండు జట్లు తలపడనున్నాయి.

## డొనాల్డ్ ట్రంప్‌కు శాంతి పురస్కారం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎట్టకేలకు శాంతి పురస్కారం లభించింది. శుక్రవారం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఫిఫా ప్రపంచకప్ 2026 డ్రా కార్యక్రమంలో ట్రంప్‌కు ఫీఫా తొలి శాంతి బహుమతి లభించింది. ఈ టోర్నీలో తొలిసారి 48 జట్లు పోటీపడుతుండగా.. నాలుగేసి చొప్పున 12 గ్రూపులుగా విభజించారు. ఈ టోర్నీ డ్రా తీయడానికి ముందు ఫీఫా అధ్యక్షుడు జియాని ఇన్‌ఫాంటినో ఈ శాంతి బహుమతిని ట్రంప్‌కు ప్రదానం చేశారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు డొనాల్డ్ ట్రంప్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేస్తోన్నట్లు జియాని తెలిపారు.నెలక్రితమే ఫీఫా ఈ శాంతి బహుమతిని ఆవిష్కరించింది. శాంతి స్థాపన కోసం అసాధారణమైన, విశిష్టమైన చర్యలు తీసుకున్న వ్యక్తులు, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసిన వారిని ఈ శాంతి పురస్కారంతో సత్కరిస్తామని అప్పట్లో ఫీఫా ప్రకటించింది. ఫీఫా వరల్డ్ కప్ డ్రా కార్యక్రమం సందర్భంగా దీన్ని వారికి ప్రదానం చేస్తామని అప్పట్లో వెల్లడించింది. ఇందులో భాగంగానే ట్రంప్‌కు తొలి ఫీఫా శాంతి అవార్డ్‌ను ప్రదానం చేసింది.ఈ అవార్డ్ స్వీకరించిన అనంతరం ట్రంప్ మాట్లాడారు. తన జీవితంలోనే ఈ అవార్డ్ అత్యుత్తమమైనదని తెలిపారు. 'నా జీవితంలోనే నాకు దక్కిన అత్యుత్తమమైన గౌరవం ఇది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడాను. ఆ పనికి గుర్తింపుగా ఈ అవార్డ్ దక్కడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది మేలో భారత్, పాకిస్థాన్‌ల మధ్యకాల్పుల విరమణకు నేను మధ్యవర్తిత్వం వహించడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలను ఆపాను. నా జోక్యంతో ఎన్నో యుద్ధాలు ఆగిపోయాయి. కొన్ని




యుద్ధాలను ప్రారంభించకముందే ఆపేసాను. సుదీర్ఘ కాలం పాటు కొనసాగుతాయని భావించిన యుద్ధాలను కూడా ఆగిపోయేలా చేసాను.నేను అధికారంలోకి రాక ముందు అమెరికాలో పరిస్థితులు బాలేవు. ఇప్పుడు ప్రపంచంలో హాటెస్ట్ దేశంగా అమెరికా మారింది. నాకు బహుమతులు అవసరం లేదు. ప్రజల ప్రాణాలే నా తొలి ప్రాధాన్యత.'అని ట్రంప్ చెప్పుకొచ్చాడు. నొబెల్ శాంతి బహుమతిని ఆశించిన ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. అయితే ట్రంప్‌ను సంతోషపరిచేందుకు ఫిఫా శాంతి అవార్డ్‌ను ప్రవేశపెట్టిందనే అభిప్రాయం వ్యక్తమైంది.

## సీఎస్‌కే, ఆర్‌సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!

ఈ ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి.ఐపీఎల్ 2025 సీజన్ ఆర్‌సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ విజేతగా నిలిచింది. ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్‌సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది.ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి.2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.



## కుల్దీప్ మ్యాజిక్.. ఒకే ఓవర్లో రెండు బిగ్ వికెట్లు..!







భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(2-38) వైజాగ్ వన్డేలో తిప్పేస్తున్నాడు. రాంచీలో ఒకేఓవర్లో రెండు వికెట్లు తీసిన ఈ చైనామన్ బౌలర్ విశాఖలోనూ తన స్పిన్ మ్యాజిక్ చూపించాడు. డెత్ ఓవర్లో గేర్ మార్చి ఆడాలనుకున్న డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(29), మార్కో యాన్సెస్(17)లను ఒకే ఓవర్లో ఔట్ చేసి సఫారీల భారీ స్కోర్ ఆశలపై నీళ్ల చల్లాడు. కుల్దీప్ ఇచ్చిన షాక్‌తో 235 వద్ద దక్షిణాఫ్రికా ఏడో వికెట్ కోల్పోయింది. 40 ఓవర్లకు సఫారీ టీమ్ స్కోర్.. 244-7.సిరీస్ విజేతను నిర్ణయించే వైజాగ్ వన్డేలో ప్రసిధ్ కృష్ణ(3-52)కు జతగా కుల్దీప్ యాదవ్(2-38) సఫారీలను దెబ్బకొడుతున్నాడు. 39వ ఓవర్లో బంతి అందుకున్న కుల్దీప్ మొదటి బంతికే డెవాల్డ్ బ్రెవిస్(29)ను ఔట్ చేశాడు. రోహిత్ క్యాచ్ అందుకోవడంతో జూనియర్ డివిలియర్స్ వెనుదిరిగాడు. ఆ తర్వాత మూడో బంతికే చిచ్చరపిడుగు మార్కో యాన్సెన్(17) పెద్ద షాట్‌కు యత్నించి బౌండరీ వద్ద జడేజా చేతికి చిక్కాడు. దాంతో.. ఒక్క పరుగు తేడాతో రెండు బిగ్ వికెట్లు పడ్డాయి. ప్రస్తుతం కార్బిన్ బాష్(4 నాటౌట్), కేశవ్ మహరాజ్(4 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

## డికాక్ క్లీన్‌బౌల్డ్.. ప్రసిధ్‌కు మూడో వికెట్..!



వైజాగ్ వేదికగా జరుగుతున్న మూడో వన్డేలో ప్రసిధ్ కృష్ణ(3-52) వికెట్ల వేట కొనసాగిస్తున్నాడు. పవర్ ప్లేలో ధారాళంగా పరుగులు సమర్పించుకున్న ప్రసిధ్.. రెండో స్పెల్‌లో కీలక వికెట్లు తీసి బ్రేకిచ్చాడు. మిడిలార్డర్‌ను దెబ్బతీసిన ఈ స్పీడ్‌స్టర్.. సెంచరీతో కదంతొక్కిన ఓపెనర్ క్వింటన్ డికాక్(106)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. దాంతో.. 199 పరుగుల వద్ద సఫారీ టీమ్ ఐదో వికెట్ కోల్పోయింది. ప్రస్తుతం మార్కో యాన్సెన్(14 నాటౌట్), డెవాల్డ్ బ్రెవిస్(26 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు. 37 ఓవర్లకు స్కోర్.. 228-5.సిరీస్ విజేతను నిర్ణయించే పోరులో భారత బౌలర్లు ఆరంభంలో తడబడినా.. మిడిల్ ఓవర్లలో వికెట్లతో చెలరేగారు. యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్(1-30) మొదటి ఓవర్లోనే రియాన్ రికెల్టన్(0) వికెట్ తీసి సఫారీలపై ఒత్తిడి పెంచాడు. అయితే.. క్వింటన్ డికాక్(106), కెప్టెన్ తెంబా బవుమా(48)లు అర్ధ శతకం భాగస్వామ్యంతో దక్షిణాఫ్రికాను ఆదుకున్నారు.హాఫ్ సెంచరీకి చేరువైన బవుమాను జడేజా బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత వచ్చిన మ్యాథ్యూ బ్రీట్జ్(24), రాయ్‌పూర్ శతక వీరుడు మర్క్‌రమ్(1)లను ఔట్ చేసిన ప్రసిధ్ కృష్ణ(3-52) స్కోర్ వేగానికి బ్రేకులు వేశాడు. కాసేపటికే 80 బంతుల్లో సెంచరీతో మెరిసిన డికాక్‌ను బౌల్డ్ చేసి సఫారీలను గట్టి దెబ్బకొట్టాడు


## సెంచరీ కొట్టిన క్వింటన్ డికాక్

విశాఖపట్టణం: దక్షిణాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డికాక్ సెంచరీతో చెలరేగాడు. భారత్‌తో జరుగుతున్న మూడవ వన్డేలో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 80 బంతుల్లో అతను 8 ఫోర్లు, ఆరు సిక్సర్లతో సెంచరీ పూర్తి చేశాడు. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన డీకాక్ ఆ తర్వాత తన జోరు పెంచాడు. హాఫ్ సెంచరీని 42 బంతుల్లో పూర్తి చేసిన అతను.. తన పవర్ స్ట్రోక్స్‌తో దుమ్మురేపాడు. 94 వద్ద భారీ సిక్సర్ కొట్టి .. వన్డేల్లో చాలా దూకుడుగా మరో సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటి వరకు డికాక్ వన్డేల్లో.. 22 సెంచరీలు చేశాడు. 106 రన్స్ చేసిన డికాక్.. ప్రసిద్ధి కృష్ణ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.తాజా సమాచారం ప్రకారం దక్షిణాఫ్రికా 32 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 196 రన్స్ చేసింది. బ్రెవిస్ 12 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో బవుమా 48, బ్రెట్‌జీ 24 రన్స్ చేసి ఔటయ్యారు.



## సిరాజ్.. నీ దావత్ అదుర్స్: మహమ్మద్ షమీ

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ ఇచ్చిన దావత్ బాగుందని వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ అన్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా.. హైదరాబాద్‌కు వచ్చిన బెంగాల్ ఆటగాళ్లకు సిరాజ్ తన రెస్టారెంట్‌లో డిన్నర్ ఏర్పాటు చేశాడు. పుదుచ్చేరితో మ్యాచ్ కోసం బెంగాల్ టీమ్ హైదరాబాద్‌కు వచ్చింది.బెంగాల్ టీమ్‌లో భాగంగా ఉన్న టీమిండియా ఆటగాళ్లు మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్‌తో పాటు ఇతర ఆటగాళ్లకు సిరాజ్ తన రెస్టారెంట్‌లో మంచి దావత్ ఇచ్చాడు. ఈ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్న మహమ్మద్ షమీ.. సిరాజ్ ఆతిథ్యం బాగుందని పేర్కొన్నాడు.'మహమ్మద్ సిరాజ్.. నాతో పాటు బెంగాల్ టీమ్ ఆటగాళ్లను తన రెస్టారెంట్‌కు ఆహ్వానించాడు. ఇది మా స్నేహాన్ని బలోపేతం చేసుకోవడానికి అద్భుతమైన మార్గం. మేమంతా కలిసి చక్కటి భోజనాన్ని ఆస్వాదించాం. సరదాగా గడిపాం. మైదానంలో, బయట మంచి స్నేహబంధాన్ని ఏర్పర్చుకుంటాం. అద్భుతమైన ఆతిథ్యానికి ధన్యావాదాలు.'అని షమీ పేర్కొన్నాడు.హైదరాబాద్, బంజరాహిల్స్ రోడ్ నెంబర్ 3లో సిరాజ్.. 'జొహార్ఫా'అనే రెస్టారెంట్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. మొఘలాయ్, పర్షియన్, అరేబియన్, చైనీస్ వంటకాలు ఈ రెస్టారెంట్ ప్రత్యేకం. గాయంతో టీమిండియాకు దూరమైన మహమ్మద్ షమీ.. పూర్తి ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటుతున్నాడు. కానీ సెలెక్టర్లు మాత్రం అతన్ని పట్టించుకోవడం లేదు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో షమీ 19.44 సగటుతో 9 వికెట్లు తీసాడు. మరోవైపు సిరాజ్ ఈ టోర్నీలో ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు. యూపీతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తరఫున బరిలోకి దిగి ఒక వికెట్ తీసాడు. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది.



# పుష్ప తో ప్రేమ, శక్తి, ధైర్యం..!

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప రెండు భాగాలు ఆడియన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. సుకుమార్ డైరెక్షన్ లో ఇదివరకు ఆర్య, ఆర్య 2 చేసిన అల్లు అర్జున్ ఈసారి పుష్ప రాజ్ పాత్రలో మాస్ బొమ్మతో వచ్చాడు. పుష్ప 1 అండ్ 2 రెండు సినిమాలు కూడా మాస్ ఆడియన్స్ ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సినిమా బీ టౌన్ ఆడియన్స్ కి బాగా ఎక్కేసింది. నేటితో పుష్ప 2 రిలీజై ఏడాది అవుతుంది. ఈ సందర్భంగా పుష్ప జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. పుష్ప కెప్టెన్ ఆఫ్ ది షిప్ సుకుమార్.. పుష్ప సినిమా ఒక మర్చిపోలేని జర్నీ అని.. ఐదేళు ఆ సినిమా కోసం పనిచేశామని అన్నారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి ప్రేమ, శక్తి, ధైర్యాన్ని పొందామని అన్నారు. ఈ సినిమాను గొప్ప ఆదరించిన దేశంలో ఉన్న వారు.. ఇతర దేశాల వారికి థాంక్స్. పుష్ప సినిమా కోసం పనిచేసిన ప్రతి ఆర్టిస్ట్, టెక్నిషియన్, మొత్తం యూనిట్, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్, కెప్టెన్ ఆఫ్ ది షిప్ సుకుమార్ గారికి అందరికీ ప్రత్యేకంగా థాంక్స్. పుష్పకు ఇంత గొప్ప విజయాన్ని అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ ఒక స్పెషల్ నోట్ తన ఎక్స్ లో రాసుకొచ్చారు. .ఈ కామెంట్ తో పాటు సుకుమార్ తనకు సీన్ వివరిస్తున్న ఒక ఫోటో అందులో అల్లు అర్జున్ ఖాకీ డ్రెస్ తో ఉన్న ఫోటో షేర్ చేశారు. పుష్ప 1 అండ్ 2 సినిమాలు సౌత్ ఆడియన్స్ కి మాత్రమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో బీభత్సం సృష్టించింది. ఐతే పుష్ప 2 చివర్లో పుష్ప 3 రాంపేజ్ అనౌన్స్ చేశారు మేకర్స్. మరి ఆ సినిమా ఎప్పుడొస్తుందో తెలియదు కానీ సినిమా ఎప్పుడు వచ్చినా సరే నెక్స్ట్ లెవెల్ గ్యారెంటీ అనేస్తున్నారు ఆడియన్స్. పుష్ప 3 కోసం ఆడియన్స్ ఆసక్తిగా..పుష్ప సినిమాలో పుష్ప రాజ్ పాత్రలో అల్లు అర్జున్ విశ్వరూపం చూపించారు. ఈ సినిమాలో రష్మిక మందన్న శ్రీవల్లి రోల్ లో అదరగొట్టేసింది. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ కూడా పుష్ప రెండు భాగాలకు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. పుష్ప 2 తర్వాత పుష్ప 3 ఉంటుందని అనౌన్స్ చేశాడు సుకుమార్. ఐతే పుష్ప 3 కోసం ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఉండగా ఆ మూవీ 3 ఏళ్ల తర్వాతే కుదురుతుందని తెలుస్తుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. సుకుమార్ నెక్స్ట్ రాం చరణ్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. పుష్ప 2 తర్వాత అట్లీతో చేస్తున్న సినిమాతో కూడా అల్లు అర్జున్ భారీ టార్గెట్ పెట్టుకున్నాడు. ఈ సినిమాపై కూడా ఆడియన్స్ లో సూపర్ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.




# ప్రేయసితో శ్రీసింహా.. తేలు, అమృతం!

: యంగ్ హీరో శ్రీ సింహా ఒక వైపు సినిమాలు, మరోవైపు పర్సనల్ లైఫ్ ని పర్ఫెక్ట్ గా బ్యాలెన్స్ చేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ లో రాగతో మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టిన సింహా, ఇప్పుడు ఆ మ్యారేజ్ లైఫ్ ని ఫుల్ గా ఎంజాయ్ చేస్తున్నారు. దాదాపు ఏడాది పూర్తవుతున్న సందర్భంగానో, లేక షూటింగ్స్ నుంచి చిన్న బ్రేక్ దొరికిందో తెలియదు కానీ.. భార్య, ఫ్రెండ్స్ తో కలిసి ఒక క్రేజీ ట్రిప్ ప్లాన్ చేశారు. ప్రస్తుతం ఆ వెకేషన్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా శ్రీ సింహా తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫోటోలు చూస్తుంటే వారు ఫుల్ చిల్ మోడ్ లో ఉన్నారని అర్థమవుతోంది. పచ్చని ప్రకృతి ఒడిలో, ఏదో హిల్ స్టేషన్ లో వారు సేద తీరుతున్నారు. భార్య రాగతో కలిసి సింహా దిగిన సెల్ఫీలు చాలా క్యూట్ గా ఉన్నాయి. ఏడాది గడిచినా వీరిద్దరిలో ఆ కొత్త జంట కళ ఏమాత్రం తగ్గలేదు. అన్యోన్యంగా, హ్యాపీగా కనిపిస్తూ కపుల్ గోల్స్ ఇస్తున్నారు. అయితే ఇది కేవలం వైఫ్ అండ్ హస్బెండ్ ట్రిప్ మాత్రమే కాదు. క్లోజ్ ఫ్రెండ్స్ కూడా ఈ ట్రిప్ లో జాయిన్ అయ్యారు. అందరూ కలిసి ఫుల్ గా సందడి చేస్తున్నారు. "టకీలా" అనే బోర్డు వెనుక గ్యాంగ్ అంతా నిల్చుని ఇచ్చిన ఫోజులు చూస్తుంటే అక్కడ పార్టీ వైబ్స్ ఏ రేంజ్ లో ఉన్నాయో ఊహించుకోవచ్చు. ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి ఇలా టైమ్ స్పెండ్ చేయడం నిజంగా బెస్ట్ మెమరీ. తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహం ఈ ఫోటోల్లో నెటిజన్లను ఎక్కువగా ఆకర్షించింది మాత్రం సింహా వేసుకున్న టీ షర్ట్. మనందరికీ ఇష్టమైన 'అమృతం' సీరియల్ క్యారెక్టర్స్ గుండు హనుమంతరావు, హర్ష వర్ధన్ బొమ్మలతో ఉన్న ఆ బ్లాక్ టీ షర్ట్ చాలా వెరైటీగా, నాస్టాల్జిక్ గా ఉంది. అలాగే కిచెన్ లో సింహా ఏదో వంట ప్రయోగం చేస్తున్న వీడియో క్లిప్ కూడా నవ్వులు పూయిస్తోంది. మీల్ ప్రిపరేషన్ అంటూ ఆయన పెట్టిన క్యాప్షన్ ఫన్నీగా ఉంది. ఈ ట్రిప్ లో వారు కేవలం ఎంజాయ్ చేయడమే కాదు, నేచర్ ని కూడా ఎక్స్ ప్లోర్ చేస్తున్నారు. అక్కడ కనిపించిన చిన్న చిన్న పువ్వులు, దారిలో కనిపించిన తేలు.. ఇలా ప్రతి దాన్ని ఫోటో తీసి మెమరీగా దాచుకున్నారు. 'మత్తు వదలరా 2' సక్సెస్ తర్వాత కెరీర్ పరంగా కూడా



జోష్ లో ఉన్న సింహా, మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులను లైన్ లో పెట్టె ప్రయత్నం చేస్తున్నారు.

# క్రిస్మస్ రేసులో బాలయ్య.. 'అఖండ' కొత్త డేట్ ఇదేనా?



నందమూరి అభిమానులు ప్రస్తుతం గందరగోళంలో ఉన్నారు. గురువారం రాత్రి జరగాల్సిన ప్రీమియర్స్ ఆగిపోవడం, ఆ వెంటనే సినిమా వాయిదా పడటం వారికి మింగుడుపడని విషయం. థియేటర్ల వరకు వచ్చి వెనుతిరిగిన ఫ్యాన్స్, అసలు సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ సస్పెన్స్ కు ఎండ్ కార్డ్ ఎప్పుడు పడుతుందో తెలియక సోషల్ మీడియాలో రకరకాల ప్రశ్నలు వేస్తున్నారు. సినిమా ఆగిపోవడానికి కారణమైన ఆర్థిక, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకోవడంలో నిర్మాతలు తలమునకలై ఉన్నారు. ఈరోస్ సంస్థతో ఉన్న వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో, అది క్లియర్ అయితే తప్ప ముందడుగు పడదు. అయితే తెర వెనుక చర్చలు మాత్రం స్పీడ్ గానే జరుగుతున్నాయని, త్వరలోనే ఒక గుడ్ న్యూస్ వింటామని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ గట్టిగానే వినిపిస్తోంది. చాలామంది ఈ వారంలోనే లేదా డిసెంబర్ 12న సినిమా వస్తుందని ఆశపడ్డారు. సమస్య చిన్నదే అయితే వెంటనే రిలీజ్ చేయొచ్చు. కానీ పరిస్థితి చూస్తుంటే ప్రమోషన్స్ కు మళ్లీ టైమ్ తీసుకుని, పర్ఫెక్ట్ గా ప్లాన్ చేయాలని టీమ్ డిసైడ్ అయినట్లుంది. అందుకే ఈ వారం, వచ్చే వారం కాకుండా కొంచెం గ్యాప్ తీసుకోవడమే బెటర్ అని భావిస్తున్నారట. హడావిడిగా వచ్చి ఇబ్బంది పడటం కంటే, కూల్ గా రావడమే మంచిదని డిసైడ్ అయ్యారు. పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న తాజా సమాచారం ప్రకారం, 'అఖండ 2: తాండవం' చిత్రాన్ని డిసెంబర్ 25న విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. క్రిస్మస్ సెలవులు కలిసి వస్తాయి కాబట్టి, ఆ డేట్ అయితేనే సేఫ్ అని భావిస్తున్నారట. అప్పటికి అన్ని లీగల్ ఇష్యూస్ క్లియర్ చేసుకుని, గ్రాండ్ గా రిలీజ్ చేయాలనేది మేకర్స్ ప్లాన్. క్రిస్మస్ బరిలో బాలయ్య దిగితే బాక్సాఫీస్ షేక్ అవ్వడం ఖాయం.



# సమంత బ్యాక్ టు వర్క్... ఇంట్రెస్టింగ్ అప్డేట్

టాలీవుడ్ తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న హీరోయిన్ సమంత గత కొన్ని రోజులుగా వ్యక్తిగత విషయాల కారణంగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఆమె నటించిన సినిమాలేవి ఈమధ్య కాలంలో విడుదల కాలేదు. దాంతో సినిమాల గురించి ఆమె వార్తలు నిలవలేదు. ఆమె ప్రేమ వ్యవహారం ఇంకా ఇతర విషయాల గురించి మాత్రమే వార్తలు నిలుస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఆమె ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడం ద్వారా తన ప్రేమ కథను సుఖాంతం చేసుకుంది. రెండోసారి వివాహం చేసుకున్న సమంత పెళ్లి ఫోటోల్లో చాలా సంతోషంగా కనిపిస్తోంది అంటూ అభిమానులు సోషల్ మీడియా వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో సమంతను ఇంత సంతోషంగా చూడలేదంటూ వారు ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమంత ఇక వర్క్ పై దృష్టి పెడుతుందని అంతా భావించారు.. అన్నట్లుగానే సమంత తన తదుపరి సినిమా పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. నందిని రెడ్డి దర్శకత్వంలో మా ఇంటి బంగారం సమంత కొన్ని నెలల క్రితం తన సొంత నిర్మాణ సంస్థ లో మా ఇంటి బంగారం అనే సినిమాను ప్రకటించింది. ఈ సినిమా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ వచ్చే సంవత్సరం ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. సమంత సొంత నిర్మాణ సంస్థలో ఈ ఏడాది శుభం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాను నిర్మించడం మాత్రమే కాకుండా చిన్న గెస్ట్ రోల్ చేయడం ద్వారా ప్రేక్షకులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మా ఇంటి బంగారం సినిమాతో చాలా సర్ప్రైజ్ లను ప్లాన్ చేస్తుంది అంటూ ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఫ్యామిలీ మూవీ అంటూనే చిన్న చిన్న ఎమోషనల్ కార్నర్స్ ని ఆమె టచ్ చేయబోతుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతుంది. సమంత గతంలో చేసిన సినిమాలతో పోలిస్తే ఈ సినిమా చాలా విభిన్నంగా ఉంటుందని ఆమె సన్నిహితులు చాలా నమ్మకంగా చెబుతున్నారు. కనుక సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సమంత సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుందని సమాచారం అందుతుంది. ఇదే సమయంలో ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నట్లు వెల్లడయ్యింది. స్వయంగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సమంతతో కలిసి వర్క్ చేయడం కోసం చాలా కాలంగా వెయిట్ చేస్తున్నాను, ఎట్టకేలకు ఆ కోరిక తీరింది. ఆమె నిర్మాణంలో, ఆమెతో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆనందాన్ని కలిగిస్తుందని గుల్షన్ దేవయ్య చెప్పుకొచ్చాడు. సినిమా గురించి ఎలాంటి వివరాలను చెప్పలేనని, కానీ ఒక మంచి పాత్రను ఈ సినిమాలో చేసి తెలుగు ప్రేక్షకులకు పరిచయం



కాబోతున్నట్లుగా ఆయన పేర్కొన్నాడు. కాంతార చాప్టర్ 1 సినిమాలో ఆయన పోషించిన పాత్రకి మంచి పేరు వచ్చిన విషయం తెలిసిందే. అందుకే ఆయన సమంత మా ఇంటి బంగారం సినిమాలో నటిస్తున్నాడు అనగానే అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాలో ఆయన పాత్ర ఉండే విధంగా దర్శకురాలు నందిని రెడ్డి ప్లాన్ చేయాలని అంతా కోరుకుంటున్నారు. ప్రస్తుతానికి సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పెద్ద హడావుడి లేదు, కానీ వచ్చే సంవత్సరం ఆరంభం నుంచి సినిమా గురించి ప్రచారం మొదలు పెట్టాలని భావిస్తున్నారట.మా ఇంటి బంగారం సినిమాలో గుల్షన్ దేవయ్య సమంత సినిమాలు అంటే తెలుగు ప్రేక్షకులు మొదటి నుండి చాలా ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అలాగే ఈ సినిమా కోసం కూడా అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవలం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ సినిమా డబ్బు చేసే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల అక్కడ కూడా సమంత అభిమానులకు ఒక ప్రత్యేకమైన కానుకగా ఈ సినిమా నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమంత గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో మరియు వ్యక్తిగత సమస్యల కారణంగా సినిమాలకు దూరంగా ఉంటుంది. అనారోగ్య సమస్యలు ఇప్పుడు లేవు, అలాగే వ్యక్తిగత సమస్యలు ఇటీవల జరిగిన పెళ్లితో పూర్తిగా సర్దుమనిగాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**